సాక్షి 24|7

అనంతపురం

మంగళవారం 29-8-2017

మనసు స్వచ్ఛం

వినాయకునికి ముస్లిం మహిళల క్షీరాభిషేకం



అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో హారతినందుకుంటున్న భక్తులు

ఘనమైన దేవుడు

ఐదు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న ఆది దేవుడు గంగమ్మ ఒడి చేరేందుకు వేళయింది. ఊరూ.. వాడా.. కులమత భేదం లేకుండా బొజ్జ గణపయ్యను ఆరాధించిన భక్తులు మంగళవారం అనంతపురంలో నిర్వహించనున్న శోభా యాత్రకు అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. శింగనమల చెరువులో నిమజ్జనానికి అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలు 8,9లో



జెడ్పీ చైర్మన్‌గా చమన్ రాజీనామా వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. గత నెల 26న రాజీనామా చేస్తానని ప్రకటించిన ఆయన ఈ నిర్ణయంపై వెనకడుగు వేశారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో ముస్లిం, దూదేకుల ఓట్లు అధికారపార్టీకి దూరమవుతాయే యోచనతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు పార్టీ ఆదేశాలతోనే రాజీనామా చేయలేదని అప్పట్లో పార్టీ వర్గాలు తెలిపాయి. సోమవారం ఫలితాలు వెలువడటంతో ఒక్క రోజు కూడా గడవక మునుపే టీడీపీ సమన్వయ కమిటీ మంగళవారం ప్రత్యేకంగా సమావేశమవుతోంది. జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హాజరవుతున్న సమావేశంలో చమన్ రాజీనామా అంశమే ప్రధానమని తెలుస్తోంది.

దోబుస్సులాట!



చమన్ దిగడు.. నాగరాజు వదలడు

జెడ్పీ చైర్మన్ పీఠం చుట్టూ రాజకీయం

- నేడు టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం
- రాజీనామాపై నేడు తేదీ ప్రకటన?
- గత నెల 26న రాజీనామా చేస్తానని ప్రకటించిన చమన్
- నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మౌనం
- ఫలితం వెలువడటంతో తిరిగి తెరపైకి వ్యవహారం

సాక్షిప్రతినిధి, అనంతపురం:

జెడ్పీ చైర్మన్‌గా చమన్ రెండున్నరేళ్లు.. గుమ్మఘట్ట జెడ్పీటీసీ పూలనాగరాజు తక్కిన కాలం కొనసాగేందుకు స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో టీడీపీ ఆధ్వర్యంలో ఒప్పందం జరిగింది. ఆ మేరకు ఈ ఏడాది జనవరి 5న చమన్ రాజీనామా చేయాల్సి ఉన్నా అలా జరగలేదు. ఈ నేపథ్యంలో జూన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్ద ఈ అంశం చర్చకు వచ్చింది. ఒప్పందానికి కట్టుబడి ఎందుకు రాజీనామా చేయలేదని, తక్షణమే దిగిపోవాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో జూలై 15న రాజీనామా చేస్తానని, నెలరోజులు గడువు ఇవ్వాలని చమన్ అభ్యర్థించగా సీఎం అంగీకరించారు. ఆ తర్వాత కూడా ఆయన

- మిగతా 2లో▶

పటిష్ట బందోబస్తు



- ఉదయం 10 గంటలకే శోభాయాత్ర ప్రారంభం
- సాయంత్రం 6 గంటలకు ముగించేలా ఏర్పాట్లు
- ఉత్సవ కమిటీ నిర్వాహకులు సహకరించాలి
- నిమజ్జన ఏర్పాట్లపై 'సాక్షి'తో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

8,9లో



ఆశలు.. బారులు

ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాల కోసం రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఇప్పుడిప్పుడే వరుణుడు కరుణిస్తుండటంతో వీలైనంత త్వరగా విత్తనం వేసేందుకు అన్నదాత సమాయత్తం అవుతున్నాడు. అయితే వ్యవసాయాధికారులు అనుకున్న సమయానికి విత్తనాలను అందించలేకపోతుండటం విమర్శలకు తావిస్తోంది. శెట్టూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బారులు తీరిన రైతులను తీస్తే అధికారుల పనితీరు ఇట్టే అర్థమవుతుంది. - శెట్టూరు

1 నుంచి 'స్వచ్ఛ విద్యాలయ'

విజయవంతం చేయాలని డీఈఓ, ఎస్ఎస్ఏ పీఓ పిలుపు

6లో

రూ.1.20 లక్షలు పలికిన లడ్డూ



లడ్డూతో నాయుడు హోటల్ యాజమాన్యం

అనంతపురం కల్చరల్: వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా పలుచోట్ల లడ్డూ వేలాలు పోటాపోటీగా జరిగాయి. కోర్టు రోడ్డులో మోటార్ మెకానిక్‌ల ఆధ్వర్యంలో వినాయక భక్త మండలి వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం లోని లడ్డూను నాయుడు హోటల్ యజమాని కరిబసి నాయుడు రూ.1.20 లక్షలకు వేలం పాట ద్వారా లడ్డూను కైవసం చేసుకున్నారు.

రెవెన్యూ కాలనీలో..

రెవెన్యూ కాలనీలోని రామాలయం వద్ద కొలువైన వినాయక మండపం వద్ద సాగిన వేలంలో కామని రవిశేఖరరెడ్డి సతీమణి కామని మధుమతి లడ్డూను దక్కించుకున్నారు. రూ.17,100కు లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో హోసూరు రాఘవేంద్ర, ఫణికుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



లడ్డూను అందజేస్తున్న దృశ్యం

శింగనమల చెరువులో నిమజ్జనం

అనంతపురం రూరల్:

నగరంలోని వినాయక ప్రతిమలను శింగనమల చెరువులో నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఆర్డీఓ మలోల పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్చెల్సీ కాలువకు నీటి విడుదల ఆలస్యం కావడంతో ఈ ఏడాది నగరంతోపాటు రూరల్ ప్రాంతాల్లోని విగ్రహాలను మొత్తం శింగనమల చెరువులోనే నిమజ్జనం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాలుగు ప్రాంతాల్లో క్రేన్ల



మాట్లాడుతున్న ఆర్డీఓ మలోల

సౌకర్యంతోపాటు భక్తులు అసౌకర్యాలకు గురికాకుండా తాగునీటి సౌకర్యం, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. డీఎస్పీ మల్లికార్జున వర్మ మాట్లాడుతూ నిమజ్జనానికి తరలివెళ్లేటప్పుడు ప్రశాంతంగా ఊరేగింపు చేసుకోవాలన్నారు.ఘర్షణలకు పాలపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక విగ్రహాల ఊరేగింపు సైతం తాడిపత్రి బస్టాండ్ వరకు మాత్రమే ఉంటుందన్నారు. అనంతరం వాహనాలను నేరుగా శింగనమల చెరువుకు తీసుకెళ్లాలన్నారు. చిన్న విగ్రహాలను తాడిపత్రి బస్టాండ్‌లో ఉంచి వెళ్లితే తామే ప్రత్యేక వాహనంతో నిమజ్జనం జరిపించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిమజ్జనానికి 1200 మంది ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భక్తి శ్రద్ధలతో నిమజ్జనం కార్యక్రమం చేపట్టాలని, వినాయక విగ్రహ కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో నగర కమిషనర్ మూర్తి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దారు అన్వర్ హుస్సేన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

దోబుస్సులాట!

▶మొదటిపేజీ తరువాయి

రాజీనామా చేయలేదు. ఈ విషయమై పత్రికల్లో కథనాల నేపథ్యంలో 26న రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఆ మాటకూ చమన్ కట్టుబడ లేదు. స్వయంగా తేదీ ప్రకటించి ఎందుకు రాజీనామా చేయలేదనే విషయం సర్వత్రా చర్చనీయాంశమైంది. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో అక్కడి ముస్లిం, దూదేకుల సామాజిక వర్గానికి చెందిన నేతలతో గత నెలలో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'అనంత' జెడ్పీ చైర్మన్‌గా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కొనసాగుతున్నారని, రాష్ట్రంలో జిల్లా పరిషత్‌లలో ఉన్న ఒక్కడినీ రాజీనామా చేయమంటే ఎలా అని ముస్లింలు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీంతో చమన్‌ను కొనసాగిస్తానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతోనే అధిష్టానం ఆదేశించే వరకూ రాజీనామా చేయొద్దని టీడీపీ అదిష్టానం నుంచి చమన్‌కు ఆదేశాలు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. 'ఏరు దాటాక తెప్ప తగలేసినట్లు' టీడీపీ అభ్యర్థి విజయం సాధించడం, ఓటర్ల అవసరం తీరిపోవడంతో ముస్లిం, దూదేకులకు ఇచ్చిన మాటను విస్మరించారు. వెంటనే చమన్ రాజీనామా కోసం పార్టీ నేతలు నేడు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు.

రాజీనామానా.. డ్రామానా?

రాజీనామా వ్యవహారంలో చమన్ కొత్త వ్యూహం రచించినట్లు తెలుస్తోంది. రాజీనామా చేయాలని ఆదేశాలు అందితే నంద్యాల ముస్లిం, దూదేకుల పెద్దలతో పాటు అనంతపురంలో ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలతో ప్రకటనలు ఇప్పించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి చమన్‌ను కొనసాగించాలని చెప్పించే ప్రయత్నాల్లో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. నాగరాజు నష్టపోయే పరిస్థితి ఉంటే జెడ్పీటీసీ ఎన్నికల్లో చేసిన ఖర్చును చమన్ చెల్లించేలా రాజీ ప్రయత్నం చేస్తే బాగుంటుందని చెప్పించే యోచనలో చమన్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇలాంటి ఎత్తుగడలు చంద్రబాబు వద్ద సాగుతాయా? అనేది వేచి చూడాలి. ఇదిలా ఉండగా చమన్‌తో పాటు ఎన్నికల్లో డబ్బులు ఖర్చుపెట్టిన నాగరాజుకు రెండున్నరేళ్లు దక్కాల్సిన జెడ్పీ పీఠం ఇప్పటికే 8 నెలలు దూరమైంది. ఇప్పటికైనా ఇతనికి పదవి దక్కితే 19-20 నెలలు మాత్రమే పదవిలో ఉంటారు. ప్రతీసారి ఏదో ఒక సాకుతో చమన్ రాజీనామా చేయకుండా తప్పించుకుంటున్నారని, ఇప్పటికైనా తనకిచ్చిన మాటను పార్టీ నిలపుకోవాలని నాగరాజు పార్టీ జిల్లా నేతలతో గట్టిగా చెబుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ నేతలు కూడా తనకు సహకరించడం లేదనే అభిప్రాయానికి నాగరాజు వచ్చినట్లు ఆయన సన్నిహితుల ద్వారా తెలుస్తోంది. చమన్ రాజీనామా చేయకుండా మళ్లీ వాయిదాల పర్వం కొనసాగితే పార్టీకి రాజీనామా చేస్తానని నాగరాజు హెచ్చరించినట్లు సమాచారం.

యోగాతో మానసిక ప్రశాంతత

ఎస్కేయూ: యోగా, ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ హెచ్.లజిపతిరాయ్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని బోధనేతర ఉద్యోగులకు వారం రోజుల పాటు ఇచ్చే ఉచితం యోగా శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. రెక్టార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగా గురువు రఘురాం ఉద్యోగులకు ఉచిత శిబిరాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు.

3న 'జలస్వప్న్' కావ్య ఆవిష్కరణ

అనంతపురం కల్చరల్: హిందీ భాషలో 'జల స్వప్న్' పేరిట ద్విభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్ రచించిన 'జలస్వప్న్' కావ్యం వచ్చేనెల 3న ఆవిష్కరణ కానున్నదని మధురకవి మల్లెల నరసింహామూర్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగులో తాను రచించిన జలస్వప్నం కావ్యాన్ని హిందీలో షరీఫ్ అద్భుతంగా రచించారని, దీనిని ఆదివారం ఉదయం 10 గంటకు స్థానిక ఎన్జీవో హోంలో ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

అనంతపురం మెడికల్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం సర్వజనాస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. మేల్, ఫిమేల్, పీడియాట్రిక్ ఓపీలు, క్యాజువాలిటీ, ఏఎంసీ, ఎన్‌ఆర్‌సీ, చిన్న పిల్లల వార్డు, ఎస్‌ఎన్‌సీయూకు వెళ్లి వైద్య సిబ్బంది, రోగులతో మాట్లాడారు. ఎన్‌ఆర్‌సీలో బరువు తక్కువున్న చిన్నారులకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారో పరిశీలించారు. క్యాజువాలిటీలో నాల్గో తరగతి ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉన్న విషయాన్ని గ్రహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్‌ఎన్‌సీయూలో పురిటి పిల్లలను పరిశీలించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ జేసీ రెడ్డి పాల్గొన్నారు.



ఎన్‌ఆర్‌సీని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్

గురుకుల పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం ఓ విద్యార్థి ప్రాణం మీదకొచ్చింది. డార్మెట్స్ రూమ్ (విశ్రాంతి గది)లో ఎంత మంది విద్యార్థులున్నారు? ఎవరు ఆబ్సెంట్ అయ్యారో చూసి బయటున్న వారిని లోపలికి వచ్చేలా చర్యలు తీసుకోకుండా గేట్లన్నీ క్లోజ్ చేయడంతో.. ఉపాధ్యాయులు ఎక్కడ తిడతారోనన్న భయంతో గోడ దూకిన విద్యార్థి పైప్‌లైన్ ఎక్కి డార్మెట్స్‌లో ప్రవేశించే ప్రయత్నంలో 10 అడుగుల ఎత్తు నుంచి కాలు జారి కింద పడ్డాడు. తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యాడు. యాజమాన్య నిర్లక్ష్యంపై విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన కణేకల్లు మండలం కణేకల్లుక్రాస్‌లోని గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి జరిగింది.

జారిపడ్డ విద్యార్థి



- నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న టెన్త్, ఇంటర్ విద్యార్థులు
- ఓ విద్యార్థి రాకుండానే గురుకుల పాఠశాల గేట్లు మూసివేత
- ఆలస్యంగా వచ్చి.. పైపు ఎక్కి రూముకు చేరుకునే ప్రయత్నంలో జారిపడ్డ విద్యార్థి
- తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలు.. 'గురుకుల' నిర్వాహకుల తీరుపై తల్లిదండ్రుల ఆగ్రహం



డార్మెట్స్ వెనుక భాగం ఇదే (ఇన్‌సెట్) చికిత్స పొందుతున్న విద్యార్థి పి.భరత్‌కుమార్

కణేకల్లు: గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఇంటర్, పదో తరగతి విద్యార్థులను మాత్రమే అనుమతించారు. సాయంకాలం 6 గంటల సమయంలో వినాయక విగ్రహం ఊరేగింపు జరిగింది. కార్యక్రమం పూర్తయ్యాక పదో తరగతి విద్యార్థి పి.భరత్‌కుమార్ మినహా మిగిలిన వారందరూ క్యాంపస్‌కు చేరుకున్నారు. సరిగ్గా పది గంటలకు గురుకుల పాఠశాల మెయిన్‌గేట్, డార్మెట్స్ గేట్లు క్లోజ్ చేశారు. నిమజ్జనానికి వెళ్లిన వారంతా వచ్చారా? లేదా? అని పరిశీలించకుండానే ఉపాధ్యాయులు గేట్లన్నీ మూసివేయించారు. రాత్రి పది గంటల తర్వాత క్యాంపస్‌కు వచ్చిన భరత్‌కుమార్ మెయిన్‌గేట్ క్లోజ్ అవడం చూసి ఏదోలా గోడ దూకి లోపలికొచ్చాడు. అనంతరం రెండంతస్తులపై ఉన్న డార్మెట్స్ రూమ్‌లోకి వెళ్లేందుకు పైప్ ఎక్కబోయాడు. కొంత ఎత్తు ఎక్కాక కాలుజారి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన విద్యార్థి కదలలేని స్థితిలో రాత్రాంతా అక్కడే మూలుగుతూ ఉండిపోయాడు. సోమవారం తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో వంట మనుషులు గమనించి పీడీ రాఘవేంద్రకు సమాచారం అందజేశారు. ఆయన వెంటనే విద్యార్థిని కణేకల్లు ఆర్డీటీ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలపడంతో ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి వెంటనే నల్లమాడ మండలం కురుమాలలో ఉంటున్న భరత్‌కుమార్ తల్లిదండ్రులు అనురాధ, మునీంద్రకు సమాచారం చేరవేశారు. వారు హుటాహుటిన వచ్చి కుమారుడిని అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్సచేయించారు. భరత్‌కుమార్‌కు కాలు విరగడంతో పాటు ముఖం, వీపు, కళ్లకు దెబ్బలు తగిలాయి. విషయం తెలుసుకున్న తహశీల్దార్ వాణిశ్రీ, ఎస్ఐ యువరాజు గురుకుల పాఠశాలకెళ్లి ఘటనపై విచారణ చేశారు.

యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

గురుకుల పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు పి.భరత్‌కుమార్‌కు ఈ ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు అనురాధ, మునీంద్ర, బాబాయ్ మునిప్రసాద్‌లు ఆరోపించారు. ఫోన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. నిమజ్జన కార్యక్రమానికి ఎంత మంది వెళ్లారు? తిరిగి ఎంత మంది లోపలకొచ్చారు? పరిశీలించి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదన్నారు. ఈ ఘటనపై సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు వారు చెప్పారు.

ప్రమాదం ఎలా జరిగిందో విద్యార్థే చెప్పాలి : ప్రిన్సిపల్

ఈ ప్రమాదం ఎలా జరిగిందో విద్యార్థి భరత్‌కుమార్ కోలుకుని చెబితే వాస్తవ పరిస్థితి తెలుస్తుందని ప్రిన్సిపల్ అరుణకుమారి పేర్కొన్నారు. డార్మెట్స్ రూమ్ పైప్‌ల వద్ద పడి ఉంటే తమ సిబ్బంది పీడీ రాఘవేంద్రకు తెలిపారని, ఆయన వెంటనే ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారని చెప్పారు. ఆ వెంటనే తల్లిదండ్రులకు కబురందించామన్నారు. ప్రస్తుతం ఆ విద్యార్థి కోలుకుంటున్నట్లు తెలిసిందన్నారు.

గుండెపోటుతో బస్సులోనే ప్రయాణికుడి మృతి



మృతి చెందిన వ్యక్తి

తనకల్లు: హఠాత్తుగా గుండెపోటు రావడంతో గుర్తు తెలియని ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులోనే మృతి చెందిన సంఘటన నల్లచెరువు సమీపంలో సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా మదనపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం కదిరికి వచ్చి తిరిగి మదనపల్లికి బయల్దేరింది. అదే బస్సులో ఓ వ్యక్తి మదనపల్లికి టికెట్ తీసుకొని బస్సు ఎక్కాడు. అయితే రాట్నాలపల్లి వద్దకు రాగానే మూర్ఛవ్యాధితో అతను బస్సులోనే సీట్ల మధ్య కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణీకులు అతని చేతిలో ఇనుప వస్తువును పెట్టి బతికించడానికి ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో నల్లచెరువు సమీపంలో ఆ వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వయసు 42 సంవత్సరాలు ఉటుందని, గళ్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కాలువలోపడి వృద్ధుడు..



మృతి చెందిన మల్లయ్య

తనకల్లు: కురమవాండ్లపల్లి సమీపంలోని హంద్రీనీవా సప్‌లై చానల్ కాలువలో పడి గుడే మల్లయ్య (61) మృతి చెందాడు. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన మేరకు.. కురమవాండ్లపల్లికి చెందిన మల్లయ్య ఈ నెల 26న మార్పురివాండ్లపల్లిలో పని ఉందంటూ భార్య సాలెమ్మకు చెప్పి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య, కుటుంబ సభ్యులు అతని కోసం గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం కాలువలో ఓ శవం తేలుతోందని స్థానికులు చెప్పడంతో వెళ్లి చూడగా.. అది మల్లయ్య మృతదేహమే అని గుర్తించి బోరున విలపించారు. తన భర్తకు మద్యం తాగే అలవాటు ఉందని, ఆ మత్తులోనే ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయి ఉంటాడని సాలెమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



హిందూపురం రూరల్: తూముకుంట చెక్ పోస్టులో సోమవారం గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు రూరల్ ఎస్ఐ ఆంజనేయులు సోమవారం తెలిపారు. మృతుడికి 50 సంవత్సరాల వయస్సు ఉంటుందని, తెల్లచొక్కా, బ్లూకలర్ పూల పంచె ధరించాడని వివరించారు. ఆచూకీ తెలిసిన వారు తమను సంప్రదించాలని ఆయన కోరారు.

కలకలం రేపుతున్న కొండచిలువ



గ్రామ సమీపంలో కనిపించిన కొండచిలువ

పుట్టపర్తి అర్బన్: మండలంలోని కంబాలపర్తి, బొంతలపల్లి గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో పెద్ద కొండ చిలువ సంచరిస్తుండడంతో మేకలు, గొర్రెల కాపర్లు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం గ్రామ సమీపంలోని కుంట వద్ద కొండ చిలువ కనిపించిందన్నారు. అటు వైపు మేత కోసం మేకలు, గొర్రెలను తోలుకెళ్లాలంటేనే భయం వేస్తోందన్నారు.

చెరుకుగడ కోసం వెళ్లి మృత్యువాత

- చిన్నారిని బలిగొన్న విద్యుదాఘాతం

చెంగుచెంగున గంతులేసుకుంటూ ఆడుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వే ఆ చిన్నారి ఇక లేదనే విషయాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. దిక్కులు పిక్కటిల్లేలా రోదించారు. అరగంటలో బడికి పోవలసిన బిడ్డ పాడెక్కడంతో వారు శోకసంద్రంలో మునిగిపోయారు.



మృతురాలు కావలి హరిణి

గుత్తి: చెరుకు గడను వానరం ఎత్తుకెళ్లడంతో దాని వెంటే మిద్దెపైకెక్కిన చిన్నారిని విద్యుదాఘాతం రూపంలో మృత్యువు కబళించింది. గుత్తి మండలం రజాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. కావలి రంగడు, లక్ష్మి దంపతుల కుమార్తె కావలి హరిణి (5) రజాపురంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఒక కోతి ఇంటిలోకి చొరబడి చెరుకు గడను మిద్దెపైకి ఎత్తుకెళ్లింది. చిన్నారి హరిణి చెరుకు గడ కోసం మిద్దె ఎక్కింది. అక్కడ అర్త్ వైర్‌కు తగిలింది. రెండు రోజులుగా వానలు కురుస్తుండటంతో అర్త్ వైర్‌కు విద్యుత్ ప్రసరించింది. అర్త్‌వైర్ తగిలిన వెంటనే విద్యుదాఘాతానికి గురైంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే హరిణి చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

తోసివేతతో ప్రాణం కోల్పోయిన వృద్ధుడు

రాయదుర్గం రూరల్: యువకుడు తోసివేయడంతో ఓ వృద్ధుడు కిందపడి తలకు తీవ్ర గాయమై మృతి చెందాడు. ఎస్ఐ మహానంది తెలిపిన మేరకు... కెంచానపల్లికి చెందిన సంజీవరాయుడు (65) ఇంటికి గ్రామానికి చెందిన ధనుంజయ అనే యువకుడు తరచూ టీవీ చూసేందుకు వచ్చాడు. తమ ఇంటికి రావొద్దని పలుమార్లు హెచ్చరించినా పదేపదే వస్తుండటంతో సోమవారం అతడిని సంజీవరాయుడు బయటకు గెంటేశాడు. అంతటితో ఆగక చొక్కాపట్టుకుని మీ నాన్న వద్దకు వెళదాం పదా అంటూ ముందుకు కదిలాడు. గొడవ అవుతుందని భావించిన ధనుంజయ విడిపించుకునే క్రమంలో సంజీవరాయుడిని తోసేశాడు.

కిందకు పడిన సంజీవరాయుడుకు తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు హుటాహుటిన కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే సంజీవరాయుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

నిమజ్జన వేడుకల్లో ఆగిన యువకుడి ఊపిరి

లేపాక్షి: నిమజ్జన వేడుకల్లో అపశ్రుతులు దొర్లుతూనే ఉన్నాయి. గణపతి బప్ప మోరియా అంటూ నృత్యం చేస్తున్న యువకుల్లో ఒకరికి శ్వాసతీసుకోవడం కష్టమై ప్రాణాలు కోల్పోయాడు. వివరాలిలా ఉన్నాయి. లేపాక్షి మండలం కల్లూరులో సోమవారం వినాయక నిమజ్జన వేడుకలు జరిగాయి. గ్రామానికి చెందిన వెంకటేశ్(19) వినాయక విగ్రహాల ఉరేగింపులో పాల్గొన్నాడు. బస్టాండు నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ఉరేగింపుగా వెళ్లారు. అక్కడ కొద్దిసేపు వినాయక విగ్రహాలు నిలబెట్టడడంతో యువకులంతా గ్రూపుగా డ్యాన్సులు చేశారు. అయితే వెంకటేశ్ అకస్మాత్తుగా ఊపిరి పీల్చుకోలేక కిందపడిపోయాడు. ఆస్పత్రికి తీసుకెళుతుండగా మార్గం మధ్యలోనే వెంకటేశ్ మృతి చెందాడని బంధువులు నారాయణప్ప, జగ్గప్ప తెలిపారు. విషయం తెలుసుకున్న తల్లి రత్నమ్మ వచ్చి బోరున విలపించింది.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలిసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

రంగస్థల కళాకారులకు ఉచిత శిక్షణ

అనంతపురం కల్చరల్:

జిల్లాలో ఎందరో ప్రతిభ కలిగిన కళాకారులున్నా చాలా మందికి అవకాశాలు రాక వెలుగులోకి రాలేక పోతున్నవారికి లలిత కళాపరిషత్తు శిక్షణతో పాటు పారితోషికం అందిస్తుందని ఎల్కేపీ కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. సోమవారం లలితకళాపరిషత్తులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రంతా జాగరణ చేస్తూ నాటకాలను చూసే ప్రేక్షకులు ఇంకా ఉన్నారని, అయితే సాగతీత రాగాలతో, అసహజమైన నటనతో చాలా మంది పౌరాణిక నాటకాలను నిస్తేజం చేస్తున్నారన్నారు. మళ్లీ నాటకాలకు పునఃవైభవం తెచ్చే సత్తా ఉన్న కళాకారులకు ఎల్కేపీ అవకాశం కల్పిస్తోందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 30 నుంచి 55 ఏళ్లలోపు ఉన్న హార్మోనిస్టులకు ప్రత్యేక పారితోషకంతోపాటు పౌరాణిక నాటకాల్లో అవకాశం ఇచ్చి, ప్రోత్సహిస్తామన్నారు. ప్రాచీన కళారూపమైన పలకల కోలన్న నాట్యాన్ని నేర్పించడానికి 30 ఏళ్ల లోపు కళాకారులకు అవకాశమిస్తామన్నారు. వచ్చే నెల 6లోపు ప్రతిభ కలిగిన కళాకారులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440076966 నంబర్లో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న ఎల్కేపీ కార్యదర్శి నారాయణస్వామి

స్పాన్సర్ సీట్ల దరఖాస్తు గడువు పొడిగింపు

జేఎన్‌టీయూ: ఎంటెక్, ఎంఫార్మసీ స్పాన్సర్ కేటగిరి సీట్లకు దరఖాస్తుకు గడువు సెప్టెంబర్ 11 వరకు పొడిగించినట్లు జేఎన్‌టీయూ అనంతపురం డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ ఎం.వి జయ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫీజు తదితర పూర్తి వివరాలు www. jntua. in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు.

జెరూసలేం యాత్రకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం సప్తగిరి సర్కిల్: ప్రభుత్వం 'జెరూసలేం యాత్ర' అనే పథకం ద్వారా అర్హులైన క్రైస్తవులకు జెరూసలేం, ఇతర పవిత్ర ప్రదేశాల సందర్శనకు అవకాశం కల్పించినట్లు మైనార్టీ కార్పొరేషన్ ఈడీ బాబా తాజుద్దీన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర 8 రోజుల పాటు సాగుతుందన్నారు. ఈ యాత్రకు రూ.87,309 ఖర్చవుతుందన్నారు. అందులో అర్హత కలిగిన యాత్రికుల్లో సంవత్సరాదాయం రూ. 3 లక్షల లోపు ఉన్నవారికి రూ 40 వేల సబ్సిడీని, రూ.3 లక్షల కంటే ఎక్కువగా ఉన్న వారికి రూ.20 వేల సబ్సిడీ ఆంధ్రప్రదేశ్ క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత కల్పించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు www. christianminorities. ap. nic. in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 08554–246615, 7396284529 నంబరులో సంప్రదించాలన్నారు.

శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలి

అనంతపురం అగ్రికల్చర్: శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని, డిమాండ్ల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సెప్టెంబర్‌లో సమ్మెలోకి వెళ్తామని విద్యుత్‌శాఖ కాంట్రాక్టు కార్మికుల యూనియన్ నాయకులు తెలిపారు. సోమవారం సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ (యుఈఈయు) ఆధ్వర్యంలో యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ (యూఈసీడబ్ల్యూయూ), మీటర్స్ రీడర్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి కాంట్రాక్టు కార్మికులుగా తక్కువ వేతనంతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. వీటితో మరికొన్ని సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారానికి చొరవ చూపకుంటే సెప్టెంబర్ నెలలో ఎప్పుడైనా సమ్మె చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. విద్యుత్‌శాఖ ఎస్ఈ అందుబాటులో లేకపోవడంలో డీఈ (టెక్నికల్) రమేష్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఈఎస్ వెంకటేష్, యూఈఈయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్ర, మారుతీ, యూఈసీడబ్ల్యూయూ రాష్ట్ర కోశాధికారి ఎన్‌వీ రమాదేవి, జిల్లా కార్యదర్శి జిలాన్, మీటర్ రీడర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం, మురళీ, నాయకులు రమేష్, శివ, దస్తగిరి, పవన్, విజయ్, శౌకత్, సద్దాంహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల యూనియన్ నాయకులు

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి మంగళవారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకు ప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం యథా విధిగా పూజలు కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు సీతారామలక్ష్మణసహిత ఆంజనేయస్వామివార్ల ప్రాకారోత్సవం.
- రాత్రి 9 గంటలకు మహా మంగళహారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

33.0°/24.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	కాకినాడ ఓట్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	కాకినాడ ఓట్
ఉ.10.30	కాకినాడ ఓట్
మ.02.30	కాకినాడ ఓట్
సా.04.30	కాకినాడ ఓట్
సా.05.00	కాకినాడ ఓట్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ

ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో

ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్

ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్

ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్

ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం టౌన్- మున్వర్‌బాషా : 9010311197
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ : 9010748990



ఈ-క్రాప్ బుకింగ్‌లో...
అవకతవకలు జరిగితే చర్యలు

- మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి
- అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

అనంతపురం అర్బన్:

పంటల సాగు వివరాల నమోదుకు సంబంధించి ఈ-క్రాప్ బుకింగ్‌లో అవకతవకలు జరిగితే బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి ఈ-క్రాప్ బుకింగ్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ, హౌసింగ్, ఉద్యాన పంటల సాగు, తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 68 శాతం ఈ-క్రాప్ బుకింగ్ చేశారన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతులు పంట సాగు చేస్తున్నారన్నారు. వ్యవసాయ, వెలుగు సిబ్బంది సంయుక్తంగా ఈ-క్రాప్ బుకింగ్ చేయాలని



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జేసీ రమామణి, పక్కన జేసీ-2 ఖాజా మొహిద్దీన్, జేడీఏ శ్రీరామ్మూర్తి

ఆదేశించారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు, అవతవకలకు తావివ్వకూడదని సూచించారు. ఇప్పటి వరకు సాగు చేయని అర్హులైన రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయాలన్నారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంటను సాగు చేయాలని, అలా చేయని రైతుల నుంచి విత్తనాల ధరను రికవరీ చేస్తామని చెప్పారు. అంతేకాక భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ నిలిపివేస్తామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతులకు అందించేందుకు ప్రభుత్వం 855 ట్రాక్టర్లను మంజూరు చేసిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా 83 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.

వేగవంతం చేయండి

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఇప్పటి వరకు 27,011 మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. వివిధ దశల్లో ఉన్న వాటిని వెంటనే పూర్తి చేసి జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా స్థానం కొంత మెరుగుపడిందన్ని ఇది వరకు దేశంలో 639 స్థానంలో ఉంటే ఇప్పుడు 543 స్థానానికి వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

ఇళ్ల నిర్మాణం చేపట్టండి

అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లకు సంబంధించి వెంటనే గ్రౌండింగ్ పనులు చేయాలని జేసీ ఆదేశించారు. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 55,114 గృహాలు కేటాయించగా, 29,699 మంది లబ్ధిదారులకు పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. ప్రీ ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో 47,430 ఇళ్లను కేటాయించగా 100 శాతం పరిపాలన అనుమతి ఇచ్చామని సూచించారు. ఇందులో నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరిగతిన గ్రౌండింగ్ చేసి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉద్యాన పంటల సాగుపై దృష్టి

ఉద్యాన పంటల సాగుకు రైతులను ప్రోత్సహించి, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పంచాయతీకి ఒక కిలోమీటర్ చొప్పున 1,003 కిలో మీటర్ల అవెన్యూ ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ-2 ఖాజా మొహిద్దీన్, జేడీఏ శ్రీరామ్మూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరాం నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



బి.ఉపేంద్ర

ఎస్కేయూ: యోగి వేమన వర్సిటీ (వైఎస్సార్ కడప జిల్లా)లోని తెలుగు విభాగంలో పరిశోధన చేసిన బి.ఉపేంద్రకు సోమవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టర్ పి.రమాదేవి పర్యవేక్షణలో 'ఒక దశాబ్దపు రాయలసీమ కథలు – ఒక పరిశీలన (1981–1990)' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అంశంపై పలు జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి.

బాధిత కుటుంబానికి చేయూత



ఎంబీఏ విభాగాధిపతికి చెక్‌ను అందచేస్తున్న దృశ్యం

ఎస్కేయూ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎస్కేయూ క్యాంపస్ కళాశాల ఎంబీఏ విద్యార్థి దీపక్ నాయక్ కుటుంబానికి సోమవారం వర్సిటీ హాస్టల్ విద్యార్థులు ఆర్థిక చేయూతనిచ్చారు. హాస్టల్ విద్యార్థులందరూ తమ ఒక రోజు మెస్ బిల్లు మొత్తం రూ.1.38 లక్షలు(ఒక లక్షా ముప్పై ఎనిమిది వేల రూపాయలు) సాయాన్ని ప్రకటించారు. ఎస్కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సుధాకర్ బాబు, హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ కే.హుస్సేన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ తిమ్మానాయక్ చెక్‌ను ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ కే.వేణుగోపాల్ రావుకు అందచేశారు. ఈ మొత్తాన్ని దీపక్‌నాయక్ కుటుంబసభ్యులకు జారీ చేయాలని కోరారు.

పైప్‌లైన్‌ను వేరే ప్రాంతంలోకి మార్చండి

అనంతపురం న్యూసిటీ: అరవిందనగర్ సర్కిల్‌లో ఉన్న నీటి పైప్‌లైన్‌ను వేరే ప్రాంతానికి మార్చాలని ఆర్‌అండ్‌బీ డీఈ సంజీవయ్య నగరపాలక సంస్థ అధికారులను కోరారు. సోమవారం నగరపాలక సంస్థ నీటి సరఫరా డీఈ కిష్టప్ప, ఆర్‌అండ్‌బీ డీఈ సంజీవయ్య పైప్‌లైన్‌ను పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో పైప్‌లైన్ అడ్డంకిగా మారుతుందన్నారు. అనంతరం మేయర్ స్వరూప పైప్‌లైన్‌ను పరిశీలించి ఆర్‌అండ్‌బీ డీఈతో మాట్లాడి నగరపాలక సంస్థ అధికారులను పలు సూచనలు చేశారు. డీఈ కిష్టప్ప వెంట ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు ఖాదర్‌బాషా, మహబూబ్ బాషా తదితరులు ఉన్నారు.

విపత్తు నిర్వహణపై శిక్షణ

అనంతపురం కల్చరల్: యువజన సంక్షేమ శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విపత్తు స్పందన సర్వీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'విపత్తు నిర్వహణ–ప్రథమ చికిత్స' శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో మూడు రోజుల పాటు సాగే శిక్షణలో తొలిరోజు కార్యక్రమానికి యువజన సంక్షేమాధికారి వెంకటేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. శిక్షణ తీసుకుంటున్న యువత ఎక్కడ విపత్తు జరిగినా స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ వైఎస్ చైర్మన్ శిరప్ప, రీజనల్ కోఆర్డినేటర్ శంకరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగస్వామి తదితరులు మాట్లాడారు.

ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

అనంతపురం మెడికల్: నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న సీతారామాంజనేయ ఆలయం సమీపంలో సోమవారం రెడ్ డ్రాప్స్ సంస్థ, గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300కు పైగా పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రెడ్ డ్రాప్స్ సంస్థ అధ్యక్షుడు రాజేశ్, ప్రధాన కార్యదర్శి సర్దార్‌వలి, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు మహేంద్ర, చైతన్య, నూర్‌బాషా పాల్గొన్నారు.

33 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

అనంతపురం సెంట్రల్: మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 33 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి ట్రాఫిక్ ఎస్‌ఐలు నాగేంద్ర, అజయ్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. తనిఖీల్లో పట్టుబడ్డ 33 మందికి సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చగా ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

రుణమాఫీ జమ చేసి ఆదుకోవాలి

డీడీఏకి రైతు సంఘం నాయకుల వినతి

అనంతపురం అర్బన్: జిల్లాలో నెలకొన్న కరువు దృష్ట్యా రుణమాఫీ మొత్తాన్ని రైతులు ఖాతాల్లో జమ చేసి ఆదుకోవాలని డీడీఏ శ్రీనివసరావుని రైతు సంఘం(సీపీఐ) నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీ కోసంలో డీడీఏని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు కలిసి వినతిపత్రం అందజేసి సమస్య వివరించారు. మూడేళ్లు గడుస్తున్నా రైతులకు రుణమాఫీ సొమ్ము వారి ఖాతాల్లో జమ చేయలేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. మూడవ విడత రుణమాఫీ ఈ ఏడాది మార్చిలోగా చేస్తామని చెప్పారని, ఆగస్టు పూర్తవుతున్నా ఇప్పటికీ చేయలేదన్నారు. డీడీఏని కలిసిన వారిలో నాయకులు మహదేవ్, నాగరాజు, బాలరాజు, ముకుందారెడ్డి తదితరులు ఉన్నారు.



డీడీఏ శ్రీనివాసరావుకు పరిస్థితి వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

ఐసీడీఎస్ పీడీగా వెంకటేశం

అనంతపురం టౌన్: సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్)ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వెంకటేశం నియమితులైయ్యారు. ఈ మేరకు మహిళ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పీడీగా ఉన్న జుబేదాబేగం ఇటీవల కర్నూలుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. అమె స్థానంలో అదనపు పీడీగా ఉన్న ఉషాపనికర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించగా ప్రస్తుతం ఆమె దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యువజన సర్వీసుల అధికారిగా ఉన్న వెంకటేశంకు ఎఫ్‌ఏసీ (ఫుల్ అడిషనల్ చార్జ్)గా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

అనంతపురం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

కబడ్డీ విజేత కూడేరు

రెండోరోజూ హోరాహోరీగా డీఎస్‌ఏ క్రీడా పోటీలు



తలపడుతున్న కూడేరు, రాప్తాడు జట్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్:

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కేజీబీవీ కూడేరు జట్టు విజేతగా నిలిచింది. జెడ్పీ ఉన్నత పాఠశాల కూడేరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా రెండోరోజు స్థానిక ఇండోర్ స్టేడియంలో కబడ్డీ, బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో జిల్లా నుంచి 16 బాలుర జట్లు, 8 బాలికల జట్లు పాల్గొన్నాయి. బాస్కెట్‌బాల్ పోటీలకు 11 బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి.

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి : డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ అన్నారు. సోమవారం రెండో రోజు క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్‌డీఓ మాట్లాడుతూ జాతీయ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రీడల ద్వారా ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు అన్ని విభాగాల్లో రాణిస్తున్నారన్నారు. మరింత శ్రద్ధ చూపి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు జీవన్‌కుమార్, మంజులా, జబీవుల్లా, ధనుంజయరెడ్డి, అనిల్‌కుమార్, ఓంప్రకాష్, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ర్యాలీ

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో మంగళవారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ తెలిపారు. టవర్‌క్లాక్ నుంచి అశోక్‌నగర్‌లోని డీఎస్‌డీఓ కార్యాలయం వరకు ర్యాలీ సాగుతుందన్నారు. సాయంత్రం స్థానిక ఇండోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానిస్తామన్నారు.

రెండవ రోజు విజేతలు వీరే

కబడ్డీ బాలికలు

కేజీబీవీ కూడేరు – విన్నర్స్

జెడ్పీఉన్నతపాఠశాల,కూడేరు–రన్నర్స్

కబడ్డీ బాలురు

జెడ్పీ ఉన్నత పాఠశాల, బెళుగుప్ప – విన్నర్స్

ట్రీనిటీ స్కూల్ పామిడి – రన్నర్స్

బాస్కెట్‌బాల్ బాలికలు

శ్రీసాయి విద్యానికేతన్, అనంతపురం – విన్నర్స్

జెడ్పీ ఉన్నత పాఠశాల, బుక్కరాయసముద్రం – రన్నర్స్

బాస్కెట్‌బాల్ బాలుర ఫైనల్స్‌కు శ్రీసాయి విద్యానికేతన్, అనంతపురం, శ్రీ చైతన్య పాఠశాల, రాంనగర్, అనంతపురం జట్లు చేరాయి. మంగళవారం ఉదయం ఫైనల్ పోటీలు జరుగుతాయని డీఎస్‌డీఓ బాషామోహిద్దీన్ తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్‌డీఓ

ప్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక పరీక్ష



ఎంపిక పోటీలను పర్యవేక్షిస్తున్న రామకృష్ణ

ఎస్కేయూ: దక్షిణ భారతదేశ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ సికింద్రాబాద్‌లో వచ్చే నెల జరుగనుంది. ఇందులో పాల్గొనే ఎన్‌ఎస్‌ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీం) వాలెంటీర్ల ఎంపిక ప్రక్రియ సోమవారం ఎస్కేయూ స్టేడియంలో జరిగింది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లకు సంబంధించిన 39 వాలెంటీర్లు పాల్గొన్నారు. పరుగు పందెం, మౌఖిక పరీక్షల ద్వారా ఈ ఎంపిక ప్రక్రియను చేశారు. ఎస్కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏ. కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ స్టేట్ ఆఫీసర్ రామకృష్ణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జీవీ రమణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వరలక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

ముగిసిన గ్రూప్-1 మెయిన్ పరీక్షలు

అనంతపురం అర్బన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి మొదలైన గ్రూప్–1 మెయిన్ పరీక్షలు సజావుగా ముగిశాయి. ఎస్‌ఎస్‌బీఎన్ డిగ్రీ , జూనియర్ కళాశాలల్లో సోమవారం పేపర్–5 పరీక్ష జరిగింది. 688 మంది అభ్యర్థులకుగానూ 407 మంది హాజరయ్యారు. పరీక్షలకు లైజన్ అధికారిగా సురేశ్‌బాబు, అసిస్టెంట్ లైజన్ అధికారులుగా నాగభూషణం, కుళ్లాయప్ప, జయరాముడు వ్యవహరించారు. పరీక్షలను ఏపీపీఎస్ మానిటరింగ్ అధికారి బి.సి.హెచ్.కుమార్‌రాజ్, కో–ఆర్డినేటర్లు పి.వసంతకుమార్, వి.సురేశ్‌బాబు పర్యవేక్షించారు.

రేపు టీటీడీసీలో జాబ్‌మేళా

అనంతపురం టౌన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ–వెలుగు, ఈజీఎం ఆధ్వర్యంలో ఈనెల 30 టీటీడీసీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. బెంగళూరులోని మూడు ప్రైవేట్ కంపెనీల్లో పని చేసేందుకు 18 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న యువకులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. టెన్త్, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండాలన్నారు.

కొనసాగుతున్న గోపాలమిత్రల ధర్నా



అనంతపురం అగ్రికల్చర్: విధుల్లోకి తీసుకోవాలంటూ తొలగించిన గోపాలమిత్రలు చేస్తున్న ధర్నా సోమవారానికి 10వ రోజుకు చేరింది. స్థానిక పశుశాఖ, డీఎల్‌డీఏ కార్యాలయం ఎదుట గత పది రోజులుగా చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కాసేపు ధర్నా చేశారు. అనంతరం గ్రీవెన్స్‌లో జేసీ–2 ఖాజామొహిద్దీన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి స్పందించిన జేసీ అక్కడే ఉన్న పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బి.సన్యాసిరావుతో సమస్యపై చర్చించారు. అసోసియేషన్ నాయకులు వెంకటేశులు, పెద్దన్న, శ్రీరాములు, కాటమయ్య, జలీల్, గురివిరెడ్డి, తిరుపాలు, శివారెడ్డి, బాలరాజు, గౌస్, ఓబులకృష్ణ, ఓబయ్య, రామాంజనేయులు, కిష్టప్ప, ఓబుళపతి, లక్ష్మన్న పాల్గొన్నారు.

1 నుంచి 'స్వచ్ఛ విద్యాలయ' ఉత్సవాలు

విజయవంతం చేయాలని డీఈఓ, ఎస్‌ఎస్‌ఏ పీడీ పిలుపు



అనంతపురం ఎడ్యుకేషన్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు విద్యాశాఖ 'స్వచ్ఛ విద్యాలయ' ఉత్సవాలు చేపడుతోంది. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈఓ లక్ష్మీనారాయణ, ఎస్‌ఎస్‌ఏ పీఓ సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1న మండలస్థాయిలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎండీఓ, తహసీల్దార్, ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తారన్నారు. 4న పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ చైర్మన్, సభ్యులు, ఏఎన్‌ఎం తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. 5న వన మహోత్సవ నిర్వహణలో భాగంగా మొక్కలు నాటడం, వాటివల్ల ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం, నాటిన మొక్కలను దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 6న పాఠశాలలో ఉపయోగపడని పాత ఫర్నీచర్, ఇతర పరికరాలను తొలగించాలని, 7న పాఠశాల తరగతి గదులను అలంకరించడం, పాఠశాల రికార్డులు, పిల్లల పుస్తకాలకు అట్టలు వేసుకునే కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. 8న పాఠశాల స్థాయిలో పిల్లలకు 'స్వచ్ఛ విద్యాలయ'పై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, వక్తృత్వ, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 11న కాంప్లెక్స్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. 12న విద్యాలయ ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవాలనీ, అలాగే చేతులు శుభ్రపరిచే దినోత్సవం చేపట్టాలని పేర్కొన్నారు. స్కూల్‌కాంప్లెక్స్ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 13న మండలస్థాయి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు. 14న పాఠశాలలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ సభ్యులను ఆహ్వానించాలని తెలిపారు. చివరి రోజు 15న మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారని చెప్పారు.

ఎన్‌టీఎస్ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం ఎడ్యుకేషన్: ఈ ఏడాది నవంబరు 5న జరిగే నేషనల్ టాలెంట్ సర్చ్ (ఎన్‌టీఎస్) పరీక్ష (మొదటి లెవల్)కు జిల్లాలో ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఐల నుంచి గుర్తింపు పొందిన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు రూ. 200 చలానా రూపంలో చెల్లించాలని, మరిన్ని వివరాలకు www. bseap. org వెబ్‌సైట్ పరిశీలించాని సూచించారు. సెప్టెంబర్ 18లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

హై రిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టండి



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

అనంతపురం మెడికల్: కాన్పుల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లీ బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గర్భిణులను 12 వారాల లోపు తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలని తెలిపారు. ఐరన్ మాత్రలు, క్యాల్షియం టాబ్లెట్లు విరివిరిగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం జరిగేలా చూడాలని తెలిపారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను వినియోగించాలన్నారు. మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని అందరూ సాధించాలన్నారు. సమీక్షలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వైవీ రావు, డీపీహెచ్ఎన్ఓ రాణి, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తు

అనంతపురం ఎడ్యుకేషన్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష రాసేందుకు ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పగడాల లక్ష్మీనారాయణ సూచించారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు దీనికి అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా సెప్టెంబర్ 18 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నవంబర్ 5న రాత పరీక్ష ఉంటుందని వెల్లడించారు. ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చూడాలని సూచించారు. మరిన్ని వివరాలకు www. bseap. org వెబ్‌సైట్ పరిశీలించాలన్నారు.

శిలగా మారిన శిల్ప



బిడ్డను కోల్పోయిన తల్లి శిల్ప



శిశువు మృతిపై ఆరా తీస్తున్న డిప్యూటీ ఆర్ఎంఓ

తొలికాన్పు...

పుట్టబోయే బిడ్డ గురించి ఆతల్లి కలలు అన్నీ ఇన్నీకావు. నవ మాసాలు మోసిన..తన కలల పంటను అందరికీ చూపించాలని తహతహలాడుతుంది. అందుకే తనకిష్టమున్నా లేకపోయినా వైద్యులు చెప్పినా సూచనలన్నీ పాటిస్తుంది. బిడ్డ గర్భంలో తిరగడం ఆగితేనే ఆందోళన చెందుతుంది...అలాంటిది...తాను కూడా సరిగా చూడక ముందే తన కనుపాప..కన్నుమూస్తే...అందుకు వైద్య సిబ్బందే కారణమైతే... ఆ తల్లి వేదన ఏమని వర్ణించగలం. ఇటువంటి స్థితే... బుక్కరాయసముద్రం చెన్నంపల్లికి చెందిన శిల్పకు ఎదురైంది. అమ్మా అనిపించుకోవాలని ఆశపడిన శిల్ప... బిడ్డ దూరమై శిలగా మారింది.

- అనంతపురం మెడికల్:

- ప్రసవం అయ్యాక ఆడశిశువు మృతి
- జీవచ్ఛవంలా మారిన తల్లి
- వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల ఆగ్రహం
- జ్వరం వస్తోందన్నా పట్టించుకోని వైనం
- సర్వజనాస్పత్రిలో దయనీయంగా వైద్య సేవలు
- వారం వ్యవధిలో రెండు శిశు మరణాలు

వైద్యుల నిర్లక్ష్యం తల్లులకు కడుపు కోత మిగులుస్తోంది. వరుస ఘటనలు జరుగుతున్నా అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్టినట్లయినా లేదు. నవ మాసాలు మోసిన బిడ్డ కళ్లెదుటే మృత్యు ఒడికి చేరుతుంటే బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోతున్నాయి. తాజాగా ఓ తల్లికి గర్భ శోకం మిగిలింది. వివరాల్లోకి వెళితే.. బుక్కరాయసముద్రం చెన్నంపల్లికి చెందిన శిల్ప, తిరుపతయ్య భార్యాభర్తలు. మొదటి కాన్పు కోసం వారం క్రితం సర్వజనాస్పత్రికి వచ్చిన శిల్ప... ఆంటినేటల్ వార్డులో చికిత్స తీసుకునేది. ఐదు రోజులు ఇక్కడ ఉంచి ఆ తర్వాత కాన్పుల వార్డుకు మార్చారు. బిడ్డ ఆరోగ్యంగానే ఉందని, సాధారణ కాన్పు అవుతుందని చెప్పడంతో కుటుంబ సభ్యుల ఆనందం అంతా ఇంతా కాదు. కాన్పుల వార్డుకు మార్చిన తర్వాత వైద్య సిబ్బంది శిల్పను పట్టించుకోవడమే మానేశారు. ఉదయం 11 గంటలకు ఓ డాక్టర్ రావడం.. పరీక్షించి వెళ్లిపోవడం జరిగింది. ఈ క్రమంలో మూడ్రోజుల క్రితం శిల్ప జ్వరంతో బాధపడింది. ఈ విషయాన్ని ఆమె అత్త లక్ష్మీదేవి లేబర్ వార్డులో ఉన్న వైద్య సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదు. 'అంత మాత్రానికే ఇక్కడికి రావాలా?' అంటూ కసురుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకునే స్థోమత లేని ఆ కుటుంబం..అన్నింటినీ భరించి అక్కడే ఉండిపోయింది. ఆదివారం రాత్రి డెలివరీ అవుతుందని చెప్పినా నొప్పులు రాలేదు. సోమవారం మధ్యాహ్నం ప్రసవ నొప్పులు రావడంతో లేబర్ గదిలోకి తీసుకెళ్లారు. కొద్ది సేపటికే ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ ఉమ్మనీరు తాగిందని చెప్పి ఎస్ఎన్సీయూలోకి తీసుకెళ్లారు. ఆ తర్వాత మృతి చెందిందని చెప్పడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రసవం చేసే సమయంలో అక్కడున్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని శిల్ప కుటుంబీకులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ విజయమ్మ లేబర్ వార్డుకు వచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శిల్పకు అందించిన వైద్యంపై డాక్టర్, సిబ్బందితో ఆరా తీశారు.

దయనీయంగా వైద్య సేవలు

అనంతపురంలోని సర్వజనాస్పత్రిలో శిశు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పెద్దాస్పత్రిని నమ్ముకుని వస్తున్న వారికి వస్తే ఇక్కడి వైద్య సేవలు నరకం చూపుతున్నాయి. ఆంటినేటల్ వార్డు నుంచి గైనిక్ వార్డు వరకు అన్ని చోట్లా గర్భిణులు, బాలింతలు నరకయాతన అనుభవిస్తున్నారు. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు శిశువులు మృత్యువాతపడినా అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణిలోనే ఉంటోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం గొల్లవాండ్లపల్లికి చెందిన జయలక్ష్మి సైతం ఈనెల 20న వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తన బిడ్డను కోల్పోవాల్సి వచ్చింది. తాజాగా శిల్ప కూడా తన బిడ్డను కోల్పోవాల్సి వచ్చింది. ఇలా వరుస ఘటనల్లో వైద్యుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నా... అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదు.

చెబుతున్నా పట్టించుకోలేదు



డెలివరీ సమయంలో కాన్పుల గదిలో నేను కూడా ఉన్నా. కాన్పు జరిగేటప్పుడు సరిగ్గా పట్టించుకోలేదు. ప్రసవం అయ్యాక బిడ్డ ఏడ్చింది. ఆ తర్వాత పిల్లల వార్డులోకి తీసుకెళ్లారు. కొద్దిసేపటికే చనిపోయిందన్నారు. మొన్న జ్వరం వస్తోందని చెప్పినా డాక్టర్లు పట్టించుకోలేదు.

– లక్ష్మీదేవి, శిల్ప అత్త

అక్రమంగా నిల్వచేసిన బాణసంచా స్వాధీనం

అనంతపురం సెంట్రల్: అనంతపురం పాతూరులోని తిలక్‌రోడ్డులో ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ చేసిన బాణసంచాను వన్‌టౌన్ పోలీసులు సోమవారం సీజ్ చేశారు. వినాయక నిమజ్జనం వేడుకలు పురస్కరించుకుని టపాసులను తెప్పించినట్లు నిర్వాహకుడు నందకిశోర్ తెలిపారు. అయితే అనుమతులు లేకుండానే బాణసంచాను నిల్వ చేసినట్లు విచారణలో తేలడంతో పోలీసులు బాణసంచాను స్వాధీనం చేసుకుని, నిర్వాహకునిపై కేసు నమోదు చేశారు. సీఐ సాయిప్రసాద్, ఎస్ఐలు వెంకటరమణ, నాగమధు పాల్గొన్నారు.



బాణసంచా సీజ్ చేస్తున్న ఎస్ఐ వెంకటరమణ

చేనేతకు చేయూతనివ్వాలి

- బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలి
- ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజనేయులు



మాట్లాడుతున్న ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్య

ధర్మవరంటౌన్: సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పాలకులు కృషి చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజనేయులు, నాయకులు బాలకృష్ణ, ఖాదర్‌బాషా డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు చేనేతల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.౹1000 కోట్లు కేటాయించాలని కోరారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడంతో చేనేత రంగం సంక్షోభంలో కూరుకు పోయిందన్నారు. ముడిసరుకులు విపరీతంగా పెరగడం... పట్టుచీరకు మద్దతు ధర లేకపోవడంతో నేతన్నలు అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే 50 వేల మంది దాకా చేనేతలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే...ఆదుకోవాల్సిన టీడీపీ ప్రభుత్వం గతంలో ఉన్న సంక్షేమ పథకాలైన ఎన్‌హెచ్‌డీసీ, ముడిపట్టు రాయితీలకు కూడా మంగళం పాడిందన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి చేనేత పాలసీని ప్రకటించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రంగ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో చేనేతల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు ఏడీఎస్ఎస్ఏఏ సర్వసభ్య సమావేశం

అనంతపురం సప్తగిరి సర్కిల్: అనంతపురం జిల్లా సెకండరీ పాఠశాలల అథ్లెటిక్స్ అసోసియేషన్(ఏడీఎస్ఎస్ఏఏ) సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 30న స్థానిక కృష్ణ కళా మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఏడీఎస్ఎస్ఏఏ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి తెలిపారు. సమావేశంలో డీఈఓ, ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, రీజినల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రామకృష్ణ, డిప్యూటీ డీఈఓలు హాజరవుతారన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొనాలన్నారు.

నృసింహుడి హుండీ ఆదాయం రూ. 36.87 లక్షలు

కదిరి: ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామికి హుండీ ద్వారా రూ. 36,87,142 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ దొడ్డా వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులతో కలిసి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించామన్నారు. నగదుతో పాటు 45 గ్రాముల బంగారం, 1,100 గ్రాముల వెండిని భక్తులు స్వామివారికి హుండీ ద్వారా సమర్పించారని తెలియజేశారు. శ్రీవారికి ఇది కేవలం 33 రోజుల ఆదాయం మాత్రమేనని వెల్లడించారు.

నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మిస్తాం

- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్



మాట్లాడుతున్న ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్

కంబదూరు: గూడులేని నిరుపేదలందరికీ శాశ్వతమైన పక్కా ఇల్లు నిర్మించి వారికి భద్రత కల్పించడమే దివంగత ఫాదర్ ఫెర్రర్ ఆశయమనీ, ఈ మేరకు ఆర్డీటీ సంస్థ ముందుకు సాగుతుందని ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 70 వేల ఇళ్లను కట్టించామన్నారు. ఇంకా ఇల్లులేని వారెవరైనా ఉంటే..వారికి కూడా పక్కా ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. సోమవారం మండలంలోని ఎర్రమల్లేపల్లి గ్రామంలో ఆర్డీటీ సంస్థ నూతనంగా నిర్మించిన 30 పక్కాగృహాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాంఛోఫెర్రర్‌తో పాటు 26 మంది స్పెయిన్ దేశస్తులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాంఛోఫెర్రర్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో 48 ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ పేదల అభ్యున్నతి కోసం అనేక సేవ కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ప్రధానంగా ఉచిత విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తోందన్నారు. సమాజంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఉన్నత విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి, ఆర్డీ నారాయణరెడ్డి, ఏటీఎల్ సుదర్శన్‌రెడ్డి, ఆర్డీటీ సిబ్బంది, నెట్‌వర్క్ టీం లీడర్లు పాల్గొన్నారు.

ముగిసిన బాస్కెట్ బాల్ పోటీలు



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న ముఖ్య అతిథులు

లేపాక్షి: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ నెల 26న ప్రారంభమైన హైదరాబాద్ రీజినల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. దక్షిణ భారత దేశంలోని 8 క్లస్టర్లలోని 80 విద్యాలయాల నుంచి సుమారు 320 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్–19 బాలుర విభాగంలో తూర్పుగోదావరి జిల్లా, బాలికల విభాగంలో ఎర్నాకులం, అండర్–17, 14 బాలుర, బాలికల విభాగాల్లో తూర్పుగోదావరి జట్టు విద్యార్థులు విజయం సాధించారు. ఇక అండర్–19 బాలుర విభాగంలో ఎర్నాకులం, బాలికల విభాగంలో తూర్పుగోదావరి, అండర్–17లో బాలుర విభాగంలో ఎర్నాకులం, బాలికల విభాగంలో ఎర్నాకులం, అండర్–14లో బాలుర విభాగంలో కొప్పల్, బాలికల విభాగంలో ఎర్నాకులం విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. విజేతలకు అనంతపురం కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, జాతీయ బాస్కెట్ బాల్ చాంపియన్ ఎం.శ్రీకాంతరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ మల్లికార్జున తదితరులు బహుమతులు అందజేశారు.

మట్టి గణేష్‌కి జై

పర్యావరణహితం కోసం 'సాక్షి' పిలుపు మేరకు చాలా మంది మట్టిగణపయ్యలు ప్రతిష్టించారు. తాము మట్టిమేలు తల పెట్టామంటూ సెల్ఫీలు తీసి పంపారు.



కార్తీక్, అనంతపురం


వంశీ, అనంతపురం


చంద్రశేఖర్, అనంతపురం


యోగి, అనంతపురం

ఉమా తనయా న



కమలానగర్‌లో 108 చేతుల వినాయకుడు, జీసెస్‌నగర్‌లో ఈశ్వర వినాయకుడు,


సప్తగిరి సర్కిల్‌లోని వినాయకచౌక్‌లో వినాయకుడితో యువతుల సెల్ఫీ..


సెల్ఫీలు

శోభాయాత్ర సాగుతుందిలా



అనంతపురం కల్చరల్:

ఐదురోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి సిద్ధమయ్యాడు. ఈసారి హెచ్చెల్సీ కెనాల్‌లో నీళ్ల లేకపోవడంతో నిమజ్జనం శింగనమల చెరువులో నిర్వహిస్తున్నారు. అందుకు తగ్గట్టు నిర్వాహకులతో పాటు పోలీసు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో దాదాపు 600 వరకు వినాయక మంటపాలను ఏర్పాటు చేశారు. ప్రధాన కూడలి అయిన సప్తగిరి చౌక్ వద్ద నుంచి నిమజ్జనానికి తరలి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సాయంత్రం 4 గంటలకు పూజలు

మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక పూజల తర్వాత నిమజ్జన ప్రారంభమవుతుంది. ప్రాచీన కళారూపాలతో, భజన సంఘాల నామస్మరణ నడుమ వినాయకుడు రాజురోడ్, శ్రీకంఠం సర్కిల్, ఆర్ట్స్ కళాశాల, టవర్‌క్లాక్ మీదుగా పాతూరు తాడిపత్రి బస్టాండు చేరుకుంటాడు. ఇక్కడకు రావడానికి రాత్రి 9 గంటలవుతుందని వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు పరుచూరి రమేష్ తెలిపారు.

రాత్రి నుంచే ట్రాఫిక్ కష్టాలు

సోమవారం రాత్రే నగరవీధులు రద్దీగా మారాయి. గణేశుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో సప్తగిరి సర్కిల్ వద్ద గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతూ నగరవాసులకు ఇబ్బందికి గురిచేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

శింగనమల వరకు..

తాడిపత్రి బస్టాండు నుంచి నేరుగా ఎటువంటి కోలాహలం లేకుండా బుక్కరాయ సముద్రం..రెడ్డిపల్లి.. రోటరీపురం... కొర్రపాడు.. ఎస్ఆర్ఐటీ మీదుగా శింగనమల చెరువు చేరుకుని అక్కడ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.

తిరుగు ప్రయాణమిలా..

నిమజ్జనం అనంతరం శింగనమల చెరువు నుంచి చిన్నజలాలపురం.. నరసాపురం.. నాగులగుడ్డం... ఓబుల కొట్టాల, ఆకులేడు..లోలూరు..బీ.కొత్తపల్లి..వడియం పేట..పాములరాయి.. సోములదొడ్డి మీదుగా నగరం చేరుకుంటారు. ఈ క్రమంలోనే నిమజ్జనం తర్వాత తిరిగి అనంతకు రావడానికి అర్ధరాత్రి 1 గంట దాటవచ్చని అందరూ భావిస్తున్నారు.





అత్యవసరంలో సిద్ధం

జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సత్యనారాయణ



అనంతపురం సెంట్రల్: జిల్లాలో అనంతపురం, తాడిపత్రి, కదిరి ముఖ్య పట్టణాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేందుకు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంటారని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి కె. సత్యనారాయణ తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అగ్నిమాపకశాఖ అధికారులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ వాహనంతో పాటు ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అంతేకాకుండా నిమజ్జనం జరిగే అన్ని ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను విధుల్లో ఉంచినట్లు వివరించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలకు పుట్టపర్తి, ఉరవకొండ ఫైర్‌స్టేషన్ కార్యాలయాల నుంచి అదనపు సిబ్బందిని తరలించినట్లు వివరించారు.

రెండు వైద్య శిబిరాలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



"వినాయక నిమజ్జనం సందర్భంగా శింగనమల, బుక్కరాయసముద్రం వద్ద రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ముగ్గురు వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలను అందుబాటులో ఉంచుతున్నాం. అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నాం. నిమజ్జనం ప్రదేశం వద్ద రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంటాయి. ఈతరాని వారు చెరువులోకి వెళ్లొద్దు. గుంపులు గుంపులుగా కూడా వెళ్లడం మంచిది కాదు. ఫస్ట్ ఎయిడ్, ఎమర్జెన్సీ మందులను సిద్ధం చేసుకున్నాం. శింగనమల ఆస్పత్రి సిబ్బందిని అప్రమత్తం చేశాం. వైద్య సేవలను ప్రోగ్రాం ఆఫీసర్లు పర్యవేక్షిస్తుంటారు."

ట్రాఫిక్ ఆ

ట్రాఫిక్ డీ

అనంతపురం సెంట్ర
అనంతపురం నగరం
ట్రాఫిక్ డీఎస్పీ నర్సి
లోకి ప్రైవేటు వా
ఉదయం 10 గంట
అవకాశాలున్నందున
రాజురోడ్డు, పాతూ
వాహనాలు పార్కిం
పార్కింగ్ చేసి రాక
తీసుకుంటామని హె


...మో నమః



...తీసుకుంటున్న భక్తులు



ఉమానగర్‌లోని ఈశ్వరుని వినాయకుడు



నీరుగంటి వీధిలోని రథం వినాయకుడు

పటిష్ట బందోబస్తు

అనంతపురం సెంట్రల్: 'కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన వేడుకలకు పటిష్ట బందోబస్తు కల్పించాం. ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదన్నదే మా లక్ష్యం. పోలీసులతో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కలిసిరావాలి. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలి' అని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహిస్తున్న వినాయక నిమజ్జన వేడుకలకు సంబంధించి ఏర్పాటు చేసిన బందోబస్తు, తీసుకుంటున్న చర్యలపై ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి: వినాయక నిమజ్జనం వేడుకలకు ఎలాంటి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు..?

ఎస్పీ: వినాయక నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట బందోబస్తు కల్పించాం. కదిరికి నేనే స్వయంగా వెళ్తున్నా. అనంతపురంలోని నిమజ్జనం వేడుకలను అడిషనల్ ఎస్పీ మల్యాద్రి పర్యవేక్షిస్తారు. దీంతో పాటు ప్రతి డివిజన్‌లో డీఎస్పీలకు బాధ్యతలు అప్పగించాం. నిరంతర పర్యవేక్షణ నడుమ నిమజ్జన వేడుకలు జరుగుతాయి.

సాక్షి: నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి షరతులు విధించారు?



జీవీజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ

ఎస్పీ: ఈ ఏడాది వర్షాభావం వల్ల దగ్గర్లో నీటి వనరులు లేవు. దీంతో నిమజ్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అనంతపురంలోని విగ్రహాలన్నింటినీ దాదాపు 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకున్నాం. అందువల్ల ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకు శోభాయాత్ర ప్రారంభించాలి. సాయంత్రం 6 గంటలకు నిమజ్జనం పూర్తి కావాలి.

సాక్షి: నిమజ్జనం సందర్భంగా రాకపోకలు ఎలా నియంత్రిస్తున్నారు?

ఎస్పీ: ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. రహదారుల వెంబడి అదనపు బలగాలను మొహరించాం. అతివేగం, పరిమితికి మించి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ద్విచక్రవాహనాలను పూర్తిగా నిషేదిస్తున్నాం. అలాగే శోభాయాత్ర వాహనాలపై ముగ్గురు, నలుగురుకు మించి ఉండకూడదు. అనంతపురంలో తాడిపత్రి బస్టాండుకు దాటి ఎక్కువ మందికి వెళ్లడానికి వీల్లేదు. వచ్చే టప్పుటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా శింగనమల నుంచి లోలూరు క్రాస్ మీదుగా జాతీయ రహదారి వెంట రావాల్సి ఉంటుంది.

సాక్షి: పోలీసుల నిబంధనలకు ఉత్సవ సమితి నిర్వాహకులు సహకరిస్తున్నారా?

ఎస్పీ: ఆలస్యంగా శోభయాత్ర మొదలుపెడితే రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అస్కారం ఉంది. ఒక కుటుంబంలో విషాదం జరిగినా అది తీరనిలోటు. అందువల్ల ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసులతో కలిసి రావాలి. ప్రతి ఒక్కరూ పోలీసుల నిబంధనల మేరకు శోభాయాత్ర ప్రారంభించి వీలైనంత త్వరగా నిమజ్జనం వేడుకలు ముగించాలి. వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలి. నిమజ్జనం ప్రాంతం చోట చెరువుల్లోకి దిగరాదు. పూడిక ఉండడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలి.

సాక్షి: నిమజ్జనం విధుల్లో ఎంతమంది పోలీసులు పాల్గొంటున్నారు.?

ఎస్పీ: అనంతపురంలో ఐదుగురు డీఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 30 మంది ఏఎస్ఐలు, 85 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 300 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డు, బ్లూకోట్స్, స్పెషల్ పార్టీ బలగాలు పాల్గొంటాయి.

- తాడిపత్రిలో నలుగురు డీఎస్పీలు, 7 మంది సీఐలు, 15 మంది ఎస్ఐలు, 25 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 200 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డ్స్, స్పెషల్ పార్టీ బలగాలు ఏర్పాటు చేశాం.
- కదిరిలో నలుగురు డీఎస్పీలు, 19 మంది సీఐలు, 33 మంది ఎస్ఐలు, 34 మంది ఏఎస్ఐలు, 90 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 278 మంది కానిస్టేబుళ్లు, 150 మంది హోంగార్డులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి





దుర్గాంజనేయ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ప్రదేశం

శింగనమల: శింగనమల చెరువు దగ్గర జరుగుతున్న నిమజ్జన పనులు దాదాపుగా పూర్తయ్యాయి. సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, పోలీస్, రెవిన్యూ అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఆర్అండ్‌బి అధికారులు దుర్గాంజినేయ దేవస్థానం వద్ద చెరువు వైపు, పాతమరువలోలోను చెరువు వైపు బారికేడ్లును ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ ఈఈ రాజేష్‌కుమార్ , ఏఈ ఓబులపతిలు నిమజ్జనం ప్రదేశంలో కంపచెట్లు తొలగించి, గుంతలు పూడ్చి వేశారు. చెరువులో ఎర్రమట్టిని తొలించి రోడ్డు వేశారు. ట్రాన్స్‌కో డీఈ నాయక్, ఏఈ ప్రసాద్‌లు విద్యుత్ సౌకర్యం పనులు పర్యవేక్షించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రెండు ట్రాన్స్‌పార్మర్లును ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అనంతనగర పాలక సంస్థ వారు సిబ్బంది విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు.

నాలుగు క్రేన్‌లు సిద్ధం

వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నాలుగు పాయింట్లు ఏర్పాటు చేశారు.

చిన్న చిన్న విగ్రహాలను దుర్గాంజినేయకొండ వద్ద, పెద్ద విగ్రహాలను పాతమరువలో మూడు చోట్లు నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు క్రేన్‌లు వినియోగిస్తున్నారు.



పాతమరువులో విద్యుత్ దీపాలకు స్తంభాలను ఏర్పాటు చేస్తున్న నగర పాలక సంస్థ సిబ్బంది



చెరువు వద్ద కొత్తగా రోడ్డు వేసిన దృశ్యం

...ంక్షలు కట్టుదిట్టం

...డీఎస్పీ నర్సింగప్ప

...ల్: వినాయక నిమజ్జనం సందర్భంగా ...లో ట్రాఫిక్ ఆంక్షలు కట్టుదిట్టం చేసినట్లు ...ంగప్ప తెలిపారు. మంగళవారం నగరం ...హనాలకు అనుమతి నిషేధించారు. ...ల నుంచి శోభాయాత్ర ప్రారంభమయ్యే ... సుభాష్‌రోడ్డు, ఎన్‌టీఆర్ మార్గ్, ...ు తదితర ప్రాంతాల్లో కార్లు, ప్రైవేటు ...ంగ్‌కు అనుమతి లేదన్నారు. ఎవరైనా ...పోకలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు ...చ్చరించారు. అలాగే ఆర్టీసీ బస్సు రాకపోకలను కూడా మళ్లీ వివరించారు.



బస్సులు ఇలా నడుస్తాయి

- కళ్యాణదుర్గం, బళ్ళారి రహదారుల నుంచి వచ్చే బస్సులు రెండవ, మూడవ రోడ్డుల గుండా బస్టాండ్ లోకి వెళతాయి.
- తాడిపత్రి, గుత్తి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు గుత్తిరోడ్డు కెనాల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంటాయి.
- తాడిపత్రికి వెళ్లే వాహనాలకు సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు





అనంతపురం కల్చరల్: వినాయక చవితి సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక కమలానగర్‌లో సాగిన శాస్త్రీయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంధ్యామూర్తి శిష్యబృందం భరతనాట్యంతో వినాయకునికి నృత్యనీరాజనాలర్పించింది. నిర్వాహకులు సుధీర్ మిత్రబృందం ఆధ్వర్యంలో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులందించారు.

అనంతపురం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

సస్యరక్షణతో తెగుళ్లకు చెక్

అనంతపురం అగ్రికల్చర్:





ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ, కంది, ఆముదం, ప్రత్తి తదితర పంటలకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి నివారించుకోవాలని ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్) కో ఆర్డినేటర్ డాక్టర్ డి.సంపత్‌కుమార్, శాస్త్రవేత్త కె.రామసుబ్బయ్య తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు అన్ని పంటలు వివిధ దశల్లో ఆశాజనకంగా ఉన్నందున వాటిని కాపాడుకోవాలని సూచించారు.

☛ వేరుశనగకు ఆశించిన శనగపచ్చ పురుగు నివారణకు ఎకరాకు 400 మి.లీ క్వినాల్‌ఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. బోర్ల కింద సాగు చేసిన పంట ఊడదశలో ఉన్నందున ఎకరాకు 200 కిలోలు జిప్సం వేసుకుంటే మేలు. ఆకులు పసుపు పచ్చగా ఉన్న ప్రాంతాల్లో ఎకరాకు ఒక కిలో అన్నబేధి (5 గ్రాములు ఫెర్రస్ సల్ఫేట్ లీటర్ నీటికి) + 200 గ్రాములు సిట్రిక్ యాసిడ్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

☛ ప్రత్తి పంటలో ప్రమాదకరమైన గులాబీరంగు కాయతొలచు పురుగు (పింక్ బౌల్‌వార్మ్) అక్కడక్కడ కనిపిస్తోంది. నివారణకు 2 మి.లీ ప్రొపినోఫాస్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. 30, 60, 90 రోజుల సమయంలో ఎకరాకు 35 కిలోలు యూరియా, 15 కిలోలు మ్యూరేట్ పొటాష్ (ఎంవోపీ) వేయాలి. 45, 75 రోజుల సమయంలో 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ ఎకరాకు రెండు కిలోలు వేయాలి.



డాట్ సెంటర్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్

☛ కంది పంట ప్రస్తుతం శాఖీయ దశలో ఉంది. 20 సెంటీమీటర్లకు ఒక మొక్క ఉండేలా ఒత్తుగా ఉన్న వాటిని తొలగించాలి.

☛ పెసరకు పల్లాకు తెగులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. 2 మి.లీ డైమిథోయేట్ లేదా 1.5 గ్రాములు అసిఫేట్ లేదా 0.4 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లీటర్ నీటికి కలిపి 15 రోజులకోసారి పిచికారి చేసుకోవాలి.

☛ బోర్ల కింద వేసిన మొక్కజొన్న పంట విత్తుకున్న వారు 25 నుంచి 30 రోజల సమయంలో ఎకరాకు 50 కిలోలు యూరియా పైపాటుగా వేయాలి. 45 నుంచి 50 రోజుల సమయంలో 50 కిలోలు యూరియా, 60 నుంచి 65 రోజుల సమయంలో మరోసారి 50 కిలోలు యూరియా + 25 కిలోలు ఎంవోపీ ఎరువులు వేయాలి. జింక్ లోపం ఉన్నట్లు కనిపిస్తే 2 గ్రాములు జింక్‌సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. వర్షాధారంగా వేసిన మొక్కజొన్న పంటకు 30 నుంచి 35 రోజులు, 50 నుంచి 55 రోజుల సమయంలో ఎకరాకు 70 కిలోలు యూరియా వేసుకుంటే మేలు.

☛ ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు కంది, పెసర, కొర్ర, అలసంద, ఉలవ, జొన్న, సజ్జ లాంటి ప్రత్యామ్నాయ పంటలు ఈనెలాఖరులోగా వేసుకుంటే బాగుంటుంది.

అక్కడక్కడ తేలికపాటి వర్షం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం కూడా 51 మండలాల పరిధిలో 1.6 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. బొమ్మనహాల్ 14.2 మి.మీ, నల్లమాడ 10.8 మి.మీ వర్షం కురిసింది. డి.హీరేహాల్, శింగనమల, పామిడి, కూడేరు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, ఆత్మకూరు, అనంతపురం, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు, తాడిమర్రి, రాప్తాడు, తనకల్లు, నల్లచెరువు, కదిరి, గోరంట్ల, బుక్కపట్టణం, చిలమత్తూరు, హిందూపురం, గుడిబండ, అమరాపురం తదితర మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 88.7 మి.మీ కాగా ఇప్పటికే 93.3 మి.మీ నమోదైంది. మొత్తమ్మీద జూన్ ఒకటి నుంచి ఇప్పటివరకు 209.9 మి.మీ కాగా 183.5 మి.మీ నమోదైంది.

986 క్వింటాళ్ల విత్తనం పంపిణీ

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా సోమవారం 5,730 మంది రైతులకు 986 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 481 క్వింటాళ్లు ఉలవలు, 378 క్వింటాళ్లు అలసందలు, 101 క్వింటాళ్లు పెసలు, 79 క్వింటాళ్లు కందులు, 18 క్వింటాళ్లు జొన్నలను పంపిణీ చేశామన్నారు. మొత్తమ్మీద ఇప్పటి వరకు 19,944 మంది రైతులకు 3,517 క్వింటాళ్లు విత్తనాలు పంపిణీ చేశామని తెలిపారు. డిమాండ్ ఉన్న మండలాల్లో మరికొద్ది రోజులు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున విత్తనాలు దుర్వినియోగం చేసుకోకుండా పంట వేసుకోవాలని సూచించారు.

పంచాయతీలకు గ్రేడ్‌లు

- సీజనల్ వ్యాధులు దరిచేరనీయం
- సాక్షితో డీపీఓ సుధాకరరెడ్డి



డీపీఓ సుధాకరరెడ్డి

అనంతపురం సిటీ: జిల్లా వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన పంచాయతీలను గుర్తించే కార్యక్రమాన్ని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టినట్లు జిల్లా పంచాయతీ అధికారి సుధాకరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన 'సాక్షి'కి పలు వివరాలను వెల్లడించారు. పంచాయతీల ఆదాయాన్ని గుర్తించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు ఈ కార్యచరణను రూపొందించినట్లు తెలిపారు. ఈ మేరకు పంచాయతీలను మూడు గ్రేడ్‌లుగా విభజిస్తామన్నారు.

గ్రేడ్‌ల వారిగా పంచాయతీలు: జిల్లాలోని 1003 గ్రామ పంచాయతీల జాబితా ఆధారంగా గ్రేడ్‌లుగా గుర్తించనున్నామన్నారు. 5 వేల జనాభా పైబడి ఉండి రూ.50 లక్షలు ఆదాయం వచ్చే పంచాయతీలను ఏ గ్రేడ్‌గా, 3 వేల నుంచి 5 వేల దాక జనాభా ఉండి రూ.30 నుంచి రూ.50 లక్షలు ఆదాయం వచ్చే వాటిని బీ గ్రేడ్‌గా గుర్తించనున్నట్లు తెలిపారు. అలాగే 3 వేలకు లోబడి జనాభా కలిగి ఉండి రూ. 30 లక్షలకు లోపు ఆదాయం వచ్చే పంచాయతీలను సీ గ్రేడ్‌గా గుర్తిస్తామన్నారు.

సీజినల్ వ్యాధులను తరిమికొడదాం: జిల్లాలోని పలు ప్రాంతాల్లో చెత్తా, చెదారం పేరుకు పోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారనీ, ఈ క్రమంలో పంచాయతీ శాఖకు చెడ్డ పేరు వస్తోందని సుధాకరరెడ్డి తెలిపారు. ప్రజలు పంచాయతీ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంచుకునేలా సిబ్బంది సేవలు ఉండాలన్నారు. వర్షా కాలంలో ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వైద్యఆరోగ్యశాఖ ఇచ్చిన నివేదికలో అనంతపురం మునిసిపాలిటీతో పాటు రూరల్, ఆత్మకూరు, కూడేరు, పెనుకొండ, బుక్కరాయసముద్రం, కదిరితో పాటు 42 ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నట్లు తెలిసిందన్నారు. ఆయా గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పెట్టుబడిలేని వ్యవసాయానికి ప్రోత్సాహం



మాట్లాడుతున్న టి.విజయకుమార్

అనంతపురం అగ్రికల్చర్: పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు (జీరోబేస్డ్ నాచురల్ ఫార్మింగ్–జెడ్‌బీఎన్ఎఫ్) ఆచరించేలా 'అనంత' రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని జెడ్‌బీఎన్ఎఫ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ టి.విజయకుమార్ ఆదేశించారు. జిల్లాకు వచ్చిన ఆయన సోమవారం సాయంత్రం స్థానిక ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో జెడ్‌బీఎన్ఎఫ్, ఎన్‌పీఎం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గతేడాది 10 క్లస్టర్లు, ఈ సంవత్సరం 18 క్లస్టర్ల పరిధిలో ఈ తరహా వ్యవసాయ పద్ధతులు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతుల చేత పెట్టుబడి లేని వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయించి పంటలు పండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఐదేళ్లలో లక్షల ఎకరాల్లో ఈ తరహా వ్యవసాయ పద్ధతులు రైతు ముంగిటకు చేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వేసిన పంటతో పోల్చితే సేంద్రియ, ప్రకృతి సిద్ధంగా వేసిన పంటకు పెట్టే ఖర్చులు, పంట దిగుబడుల్లో తేడా ఎక్కువగా ఉందని రుజువైందన్నారు. కార్యక్రమంలో జేసీ–2 ఖాజా మొహిద్దీన్, వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి, డీడీఏ శ్రీనివాసరావు, ఆత్మ పీడీ డాక్టర్ పి.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు

అనంతపురం అగ్రికల్చర్: గాలికుంటు వ్యాధి (ఫూట్ అండ్ మౌత్ డిసీసెస్–ఎఫ్ఎండీ) సోకకుండా పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బి.సన్యాసిరావు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా టీకాల కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రైతులు తమ పశువులు, ఎద్దులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.

విచారణ ఆపేదాకా ఆందోళన



డీసీసీబీ ఎదుట ఉద్యోగులు నిరసన

అనంతపురం అగ్రికల్చర్: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ప్రతిష్టకు భంగం వాటిల్లేలా వేసిన సెక్షన్ 51 విచారణను నిలిపేదాకా ఆందోళన కొనసాగిస్తామని ఆ బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక డీసీసీబీ ఎదుట వారు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ నష్టాలను అధిగమించి అభివృద్ధిలో నడుస్తున్న బ్యాంకులో ఎలాంటి అవతకవలు జరగకున్నా కావాలని ఇబ్బంది పెట్టడానికి సహకార శాఖ రిజిస్ట్రార్ విచారణకు ఆదేశించడం, విచారణాధికారి ఉద్యోగులను వేధించేలా వ్యవహరించడం జరుగుతోందన్నారు. విచారణను వెంటనే ఆపకపోతే ఎన్ని రోజులైనా ఆందోళన కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు అనంతపద్మనాభం, రమేష్, దుర్గాప్రసాద్, రమణారెడ్డి, శ్రీధర్, ప్రసన్నలక్ష్మి, రాధిక, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



తమ్మయ్యదొడ్డిలో సేంద్రియ పంటలను పరిశీలిస్తున్న జేడీఏ

కుందుర్పి: సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయ శాఖ గుంటూరు సాధికారత సంస్థ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయకుమార్, జేడీఏ శ్రీరామూర్తి, కళ్యాణదుర్గం వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు రవిశంకర్ తదితరులు తెలిపారు. సోమవారం వారు మండలంలోని తమ్మయ్యదొడ్డి, బండమీదపల్లి గ్రామాల్లో సేంద్రియ పద్ధతుల్లో సాగుచేసిన వేరుశనగ, వక్క , ఆముదం, ఉలువ, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, సేంద్రియ ఎరువుల తయారీ వాడకం తదితర అంశాలను రైతులకు వివరించారు.సేంద్రియ ఎరువుల తయారీతో పాటు పొలాల్లో లైనింగ్ ఫారంపాండ్ల ఏర్పాటు వృక్ష పంటల ఉత్పాదకత పెంపునకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను వివరించారు. అనంతరం జేడీఏ మాట్లాడుతూ వేరుశనగ సాగుచేయని రైతులు మాత్రమే నవధాన్యాల విత్తనాలను తీసుకోవాలని సూచించారు. వచ్చే నెల 15వతేదీ లోపు పంటనష్ట పరిహారం అందని రైతలందరికీ పరిహారాన్ని ఖాతాల్లో జమచేస్తామని ఇప్పటికే 80 శాతం మంది రైతులకు సంబంధించి పరిహారం జాబితాల్లో జమచేశామని తెలిపారు. కుందుర్పి మండలంలోని బండమీదపల్లి ఏరియా జెడ్‌బీఎన్ఎఫ్ పర్యవేక్షణలో పరస్పర సహకారంతో రైతులు ఉమ్మడిగా ప్రకృతి వ్యవసాయం చేపట్టడంతో రైతులు చేస్తున్న కృషిని వారు అభినందించారు. కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ శాస్త్రవేత్త ఎలమంధారెడ్డి, వ్యవసాయ అధికారి మధుకుమార్, డీపీఎం లక్ష్మణనాయక్, ఎంటీఎల్ రిజ్వానా, నారాయణరెడ్డి, సీఏ రమేష్ రైతులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LEASE / RENT

■ ATP, హౌసింగ్ బోర్డ్ – వెంకటేశ్వర నగర్, 2వ లైన్ విశాలమైన తూర్పు ఫేస్ 2 BHK, కారు పార్కింగ్ సౌకర్యంతో నివాసానికి / ఆఫీస్‌కు Lease / Rent కు కలదు. సెల్ : 9849463347. [A-597608]

PLOTS FOR SALE

■ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్రదించండి: 7676100009, www.royalprovince.com [WB-20143]

Education

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

ఉచిత శిక్షణ-వసతి

■ ఆర్మీ, S.S.C., R.P.F.కు దరఖాస్తు చేసుకున్న యువతీ యువకులకు 3 నెలల పాటు ఉచిత శిక్షణ, ఫిజికల్ ట్రైనింగ్, వసతి కల్పించబడును. సంప్ర. 9676042701, 9550272265. [A-597615]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-2567]

DISTANCE EDUCATION

■ ఒకే సం॥లో S.S.C, ఇంటర్, డిగ్రీ మొ॥ కోర్సులు పూర్తి చేయు అద్భుత అవకాశం గలదు. వివరాలకు:- చేతన ఓపన్ స్కూల్ & కాలేజ్, ఆలమూరు రోడ్, రుద్రంపేట, ATP. సెల్: 9490404897, 9490979177. [A-8496]

ONE SITTING

■ Inter Failed Students Study 3 Yrs Degree in Hotel Management Practical Oriented Course. Lakhs of Jobs for Spot Admissions. ✆ 88855 47887. Wanted F & B Faculty [B-599087]

DMLT (ల్యాబ్ టెక్నీషియన్)

■ 2 సం॥ కోర్సునకు గత 20 సం॥ల నుంచి అద్భుత విజయాలు సాధిస్తున్న SEEDS పారామెడికల్ కాలేజ్ నందు 2017–18 సం॥నకు అడ్మిషన్స్ జరుగుతున్నవి. అర్హత: ఏదైనా ఇంటర్ పాస్, అర్హులైన SC, ST, BC, EBC మైనార్టీలకు స్కాలర్‌షిప్ గలదు. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సంప్ర॥ Dr. A. కేశన్న, SEEDS పారామెడికల్ కాలేజ్, కమలానగర్, ATP. Cell: 94402 55034, 73308 65311, Ph: 08554-220110. [A-3332]

Services

అప్న షాది బ్యూరో (ముస్లింలకు)

■ ముస్లింలకు మాత్రమే అన్ని రకాల ఉద్యోగస్థులు & వ్యాపారస్తులయిన వధూవరుల సంబంధాలు చూడబడును. బయోడేటాను SMS ద్వారా పంపించండి. Timings : 6 PM to 9 PM. సెల్: 9705173468, ATP. [A-597547]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6188]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

Wanted

WANTED

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5–8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ Hyd.లో ప్రముఖ కంపెనీలకై ఏరియాలో హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥గార్డ్స్ పనిచేయుటకు కావలెను. జీ: 15–18 వేలు, రూం+ భోజనం ఫ్రీ. చదువు లేకున్నా. సంప్ర: 1-138, బాలానగర్. 8125311173, 7330706940. [H-693536]

■ మీరు నిరుద్యోగుల : అయితే మా కంపెనీ వ్యాపార ప్రకటనలు SMS (r) పాంప్లేట్స్ ద్వారా పంపుటకు స్త్రీ+పు అభ్యర్థులకు 10 మందికి అవకాశం కలదు. ఫుల్‌టైం+ పార్ట్‌టైం. అవకాశం కల్పించబడును. (Mobile Free) ఆకర్షణీయమైన జీతం. Ph: 7330845986. [R-228]

■ తాడిపత్రి నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 5.6'' ఎత్తు. 10th పాస్/ఫెయిల్, తాడిపత్రి టౌన్ వాసులకు మాత్రమే. జీతం + ESI, P.F. అదనం. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-597614]

■ ఉపాధి అవకాశాలు : 10th, Inter, డిగ్రీ, ITI డిప్లొమా, ఒకేషనల్ చదివిన 30 సం॥లోపు వారు కావలెను. స్త్రీ/పు లకు ఉద్యోగ అవకాశాలు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 9866583647 [M-855893]

■ నంద్యాల, బనగానపల్లె, ఎర్రగుంట్ల, తాడిపత్రి, నెల్లూరు, తిరుపతి సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20–45, 8 గం॥లు డ్యూటీ, జీతం: 8–10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598181]

■ A well reputed educational group require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ అనంతపురం మరియు ఇతర నగరాలలో పని చేయుటకు టీచర్స్, లెక్చరర్స్, వార్డెన్స్, అటెండర్స్ అర్జెంటుగా కావలెను. విద్యార్హతలు 10th, ఇంటర్, డిగ్రీ, B.Tech., M.Tech., MBA, MCA. శివసాయి జాబ్ కన్సల్టెన్సీ, విద్యుత్‌నగర్ మెయిన్ రోడ్, అనంతపురం. 9391005029, 7780540266. [A-8494]

■ అనంతపురం నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచింగ్ ఫ్యాకల్టీ, కంప్యూటర్ ఆపరేటర్స్, ANM, GNM, వార్డెన్స్, ట్యూటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్స్, Tally అకౌంటెంట్స్ అర్జెంటుగా కావలెను & చదువు లేనివారికి హౌస్ కీపింగ్, ఆయాలు, ఆఫీస్ బాయ్స్ కావలెను. సెల్: 8297269022, 8297196353. [A-8476]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు అనంతపురం టౌన్, ధర్మ వరం, తాడిపత్రి, హిందూపురం, గుంత కల్లు, కదిరిలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటి వ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆8096185999, 8367556999 [B-586]

■ ప్రముఖ 3 వీలర్ ఆటో షోరూమ్ - యోగనంది మోటార్స్, రుద్రంపేట బైపాస్, ATP వారికి కళ్యాణదుర్గం, తాడిపత్రి, ధర్మవరం బ్రాంచ్‌లకు మేనేజర్స్, ''వర్క్ మేనేజర్స్'' మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. & ATP బ్రాంచ్‌కి అనుభవం గల మేనేజర్, అకౌంటెంట్ కావలెను. ఆటోమొబైల్స్, సేల్స్ రంగంలో కనీసం 2, 3 సం॥ అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 7729990324, 7729990386, 08554-227733. [A-8497]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వెల్లువెత్తిన వినతులు

- మీకోసంలో కుప్పలు తెప్పలుగా అర్జీలు
- భూసమస్యలపైనే అధికం

అనంతపురం అర్బన్:

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల ప్రజల నుంచి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో వినతులు వెల్లువెత్తాయి. భూమి పట్టదారు పాసుపుస్తకం ఇవ్వలేదని కొందరు.. పట్టా ఉన్నా వేరొకరు సాగు చేసుకుంటున్నారంటూ ఇంకొందరు...భూమిని ఆక్రమించుకున్నారని మరికొందరు.. ఇలా పలు సమస్యలు విన్నవించుకునేందుకు కలెక్టరేట్‌కు బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి, జేసీ–2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్, డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవి వినతులు స్వీకరించారు. మొత్తం 339 అర్జీలు వచ్చాయి . ఇందులో ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి 26 అర్జీలుండగా, భూ సమస్యలు పరిష్కరించాలని 100కి పైగా వచ్చాయి. పెండింగ్ అర్జీలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి, ఇతర అధికారులు

భూమి సమస్యలు ఇవీ..

- చెన్నేకొత్తపల్లి మండలం దామాజీపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 79–3లో 1.15 ఎకరాలు, 79–6లో 0.15 ఎకరాలు, 76–4లో 2.15 ఎకరాలు, 79–5లో 0.74 ఎకరాల భూమిని 20 ఏళ్లగా సాగు చేసుకుంటున్నామని లక్ష్మిదేవి, లింగమయ్య, నాగమ్మ అనే మహిళలు తెలిపారు. పట్టాలు ఇవ్వాలని ఏళ్లగా తిరుగుతున్నా పట్టించుకులేదని వాపోయారు.
- తమ పొలం వేరొకరి పేరున మార్చారంటూ వీరమ్మ, ఆమె కుమారుడు వన్నూరుస్వామి మొరపెట్టుకున్నారు. బొమ్మనహాల్ మండలం డి.హొన్నూరు గ్రామంలో సర్వే నెంబరు 85లో తమకు ఆరు ఎకరాల భూమికి పట్టా నం.430 ఉందన్నారు. అయితే మీ–సేవలో 1–బి తీసుకుంటే 85 సర్వే నంబరులో 12.44 ఎకరాలు పెద్ద తిప్పమ్మ పేరున, 10.44 ఎకరాలు జి.వి.తిప్పమ్మ పేరున వస్తోందని ఫిర్యాదు చేశారు.
- భూమికి ఆక్రమించుకున్నారని హైదర్‌బాషా అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం మండలం బాలెవెంటాపురం గ్రామంలో సర్వే నంబరు 917–1లో 4.60 ఎకరాల భూమికి 1997లో పట్టా ఇచ్చారని చెప్పాడు. అయితే మహమ్మద్ అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని వాపోయాడు. ఎన్ని సార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని ఫిర్యాదు చేశాడు.

మరికొన్ని సమస్యలు ఇలా...

- ధర్మవరం, యాడికి, ఉరవకొండ, హిందూపురం తదితర ప్రాంతాల్లోని చేనేత కార్మికులకు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని రామకృష్ణ, తదితరులు అర్జీ సమర్పించారు. పాసు పుస్తకాలు లేకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.
- మాజీ సైనికోద్యోగినైన తనకు పొలం, ఇంటి స్థలం మంజూరు చేయాలని తాడిపత్రికి చెందిన పి.రంగడు కోరారు. 2014లో తాను వీఆర్‌ఎస్ తీసుకున్నారని (సీఆర్‌పీఎష్ 933243098) చెప్పాడు. తాడిపత్రి గ్రామంలోనే తనకు ఐదు ఎకరాల పొలం, ఇంటి స్థలం మంజూరు చేసేలా తహసీల్దారుకు ఆదేశాలివ్వాలని కోరాడు.

డీటీల పదోన్నతికి లైన్ క్లియర్

- ప్రస్తుతం నలుగురికి అవకాశం
- త్వరలో మరో ముగ్గురికి

అనంతపురం అర్బన్:నలుగురు డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతి కల్పించేందుకు లైన్ క్లియర్ అయ్యింది. సోమవారం విజయవాడలో జరిగిన డిపార్టమెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ)సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించినట్లు రెవెన్యూశాఖ అధికారవర్గాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 72 మంది డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించేందుకు డీపీఓ ఆమోదం తెలిపింది. ఇందులో జోన్–4 పరిధిలోని అనంతపురం, వైఎస్‌ఆర్, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు చెందిన 18 మందికి అవకాశం లభించినట్లు ఆశాఖ వర్గాలు తెలిపాయి. జిల్లా రెవెన్యూ శాఖలో ఏడుగురు పదోన్నతి జాబితాలో ఉండగా అందులో నలుగురికి అవకాశం లభించిందని తెలిపాయి. డిప్యూటీ తహసీల్దార్లు అనిల్ కుమార్, శీలా జయరామప్ప, రామశేఖర్, వి.రామాంజనేయరెడ్డికి పదోన్నతి లభించనుంది. మిగిలిన ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్లలో నారాయణ, ఓబన్న, భాస్కర్ నారాయణకు త్వరలో పదోన్నతి కల్పిస్తారని అధికారవర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో 42 మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించే ఫైలు ప్రభుత్వ అప్రూవల్ కోసం సిద్ధంగా ఉందని చెప్పాయి. ప్రక్రియ పూర్తయితే 42 తహసీల్దారు స్థానాలు ఖాళీ ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుతం మిగిలిపోయిన ముగ్గరికి అప్పుడు అవకాశం వస్తుందని రెవెన్యూ శాఖ వర్గాలు తెలిపాయి.

ట్రాన్స్‌ఫార్మర్ల తనిఖీ



ట్రాన్స్‌ఫార్మర్ల నాణ్యతను పరిశీలిస్తున్న ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి

అనంతపురం అగ్రికల్చర్:జిల్లాకు వచ్చిన సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎస్పీడీసీఎల్) డైరెక్టర్ పుల్లారెడ్డి స్థానిక బళ్లారిరోడ్డులో ఉన్న ఎస్పీఎం షెడ్డులో హై ఓల్టేజ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థ (హెచ్‌వీడీఎస్)కు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం పరిశీలించారు. 16 కేవీఏ, 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను విప్పి లోపలున్న విడిభాగాలు, కేబుళ్ల నాణ్యతను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఉన్నట్లు సంతృప్తి వ్యక్తం చేస్తూ... నాణ్యత విషయంలో రాజీపడొద్దని జిల్లా అధికారులను ఆదేశించారు. డైరెక్టర్ వెంట విద్యుత్‌శాఖ కర్నూలు జోన్ సీఈ ఎం.పీరయ్య, తిరుపతి జోన్ ప్రాజెక్టు విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, క్వాలిటీ కంట్రోల్ విభాగం ఎస్ఈ ఆర్ఎన్ ప్రసాదరెడ్డి, జిల్లా ఎస్ఈ డి.వరకుమార్, డీఈలు కె.సంపత్‌కుమార్, రవీంద్రకుమార్, ఏడీఈ ఎంఎల్ఎన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా ఆర్డీటీ క్రీడా పోటీలు

రెండో రోజు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం సప్తగిరి సర్కిల్:

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు రెండవ రోజు సోమవారం కూడా ఉత్సాహంగా సాగాయి. స్థానిక అనంత క్రీడా గ్రామంలో రెండవ రోజు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. అథ్లెటిక్స్‌లో 100 మీ.పరుగు, గోనే సంచి పరుగు, లెమన్‌రన్ వంటి క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


ఫుట్‌బాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు



క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

బైజింగ్ భూటియా జట్టు విజయం

ఆర్డీటీ అకాడమీకి చెందిన 170 మంది క్రీడాకారులను 17 జట్లుగా విభజించి వారికి నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో బైజింగ్ భూటియా జట్టు విజయం సాధించింది. లీగ్ పద్ధతిలో జరిగిన మ్యాచుల్లో బైజింగ్ భూటియా, సైనా నెహ్వాల్ జట్లు ఫైనల్‌కు చేరాయి. ఫైనల్‌లో బైజింగ్ భూటియా జట్టు విజయం సాధించింది. డ్రాయింగ్ పోటీల్లో విభిన్న రూపాలతో క్రీడాకారులు తమ డ్రాయింగ్ కళతో ఆకట్టుకున్నారు.

క్రీడలను ఆస్వాదించాలి

- ఆర్డీటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ జేవియర్

క్రీడాకారులు క్రీడలను ఆస్వాదించాలని ఆర్డీటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ జేవియర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, స్పోర్ట్స్ సెంటర్ మేనేజర్ సురేంద్ర, ఆర్డీటీ కోచ్‌లు అనిల్‌కుమార్, దాదాఖలందర్, లక్ష్మీనారాయణ, మధుసుధన్, ఆర్డీటీ గ్రాస్ రూట్ కో–ఆర్డీనేటర్ వంశీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి క్రీడల్లో గుర్తింపు సాధించిన క్రీడాకారులు అబ్దుల్‌రజాక్, చంద్రమౌళి, ప్రభాకర్‌లను ఘనంగా సన్మానించారు.

నేడు హాకీ పోటీలు

ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా చివరి రోజు హాకీ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. సాయంత్రం ముగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. చివరి రోజు కబడ్డీ క్రీడలో రాణించిన విశ్వనాథ్ చౌదరి, వాలీబాల్ క్రీడలో రాణించిన నరేష్, బస్కెట్‌బాల్ క్రీడలో రాణించిన శ్రీకాంత్‌రెడ్డిలను సన్మానిస్తున్నట్లు ఆయన వివరించారు.

సెప్టెంబర్ 14న క్రైస్తవుల సదస్సు

అనంతపురం రూరల్: సెప్టెంబర్ 14న విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్న క్రైస్తవుల సదస్సుకు పెద్ద ఎత్తున క్రైస్తవులు తరలిరావాలని క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ సంస్థ అధ్యక్షుడు మెల్కీసెదేక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో 70 ఏళ్ల స్వాతంత్ర్య ఉద్యమంలో దళిత క్రైస్తవుల సామాజిక న్యాయం అనే అంశంపై చర్చ ఉంటుందన్నారు. క్రైస్తవ సంఘం నాయకులు శ్యామ్‌సుందర్, శ్రీనివాసులు, జాన్‌మార్క్ పాల్గొన్నారు.

నేడు మంత్రి దేవినేని రాక

అనంతపురం కల్చరల్: రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం జిల్లాకు రానున్నారు. రెండు రోజుల పాటు జిల్లాలో సాగే వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు. 29న ఉదయం 11.30 గంటలకు జిల్లా సమన్వయ సమావేశంలో, మధ్యాహ్నం 3 గంటల నుంచి స్థానిక కార్యక్రమాలలో పాల్గొనున్నారు. 30న మధ్యాహ్నం 3 గంటలకు ఐఏబీ సమావేశంలో పాల్గొని అదే రోజు రాత్రి బెంగళూరుకు వెళ్లనున్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

అనంతపురం సప్తగిరి సర్కిల్: మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులోకుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నట్లు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ బాబా తాజుద్దీన్ తెలిపారు.

షటిల్ పోటీల్లో రాణింపు


ఓంప్రకాష్

అనంతపురం ఎడ్యుకేషన్: ఇటీవల జరిగిన జిల్లాస్థాయి అండర్–12 షటిల్ పోటీల్లో స్థానిక సాయినగర్‌లోని కేశవరెడ్డి స్కూల్ 7వ తరగతి విద్యార్థి ఓంప్రకాష్ సత్తా చాటి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ మేరకు సోమవారం ఓంప్రకాష్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించింది. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఏజీఎం శ్రీకాంత్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువతి ఆచూకీ లభ్యం

అనంతపురం సెంట్రల్: నగరంలోని రుద్రంపేటలో అదృశ్యమైన యువతి(19) ఆచూకీని సోమవారం నాల్గో పట్టణ పోలీసులు కనుగొన్నారు. ఇంట్లో మనస్పర్థలు కారణంగా సదురు యువతి బెంగుళూరుకు వెళ్లిపోయింది. దీంతో తల్లిదండ్రులు వారం రోజుల క్రితం నాల్గో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు బెంగుళూరులో ఉన్నట్లు గుర్తించారు. యువతిని సోమవారం జిల్లాకు తీసుకొచ్చి సీఐ శ్యామరావు సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

అనంతపురం సెంట్రల్: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన సోమవారం నగరంలో నాయక్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాయక్‌నగర్‌కు చెందిన రాజు(30) మంగళవారం విషద్రావకం తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడ్డారు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతల సంబరాలు

అనంతపురం టౌన్: కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో నగరంలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఫలితం వెలువడగానే మంత్రి సునీత, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి నివాసాల వద్ద నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ చేశారు. ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, జెడ్పీ చైర్మన్ చమన్‌సాహెబ్, మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, తెలుగు యువత అధ్యక్షుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అపశ్రుతులపై ఎస్పీ సీరియస్

- మంటపాల వద్దకెళ్లి కౌన్సెలింగ్ ఇవ్వండి
- ట్రాన్స్‌కో ఉద్యోగుల సేవల వినియోగంపై ట్రాన్స్‌కో ఎస్‌ఈకి లేఖ

అనంతపురం సెంట్రల్: జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగిన నిమజ్జన వేడుకల్లో విద్యుదాఘాతం కారణంగా జరిగిన అపశ్రుతులపై జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ తీవ్రంగా పరిగణించారు. తొలి నుంచి వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా ముగించాలనే లక్ష్యంతో పోలీసులకు పలు సూచనలు చేశారు. అయినప్పటికీ విద్యుదాఘాతం కారణంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. దీంతో సోమవారం జిల్లావ్యాప్తంగా పోలీసులందరికీ ప్రతి మంటపాన్ని సందర్శించి ప్రమాదాలపై కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. మంగళవారం నగరంలో జరగనున్న నిమజ్జనం సందర్భంగా వినాయకులను ఎత్తే సమయంలో, మంటపాలు తొలగించే సమయంలో జాగ్రత్తగా పాటించాలన్నారు. అలాగే ట్రాన్స్‌కో అధికారులు కూడా చొరవ తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్‌ఈ ప్రసాద్‌రెడ్డితో మాట్లాడారు. ప్రత్యేకంగా లేఖ కూడా రాశారు. హిందూపురంలో ఏడు రోజుల పాటు వినాయక వేడుకలు జరుగుతాయని అక్కడి పోలీసులు సిబ్బంది అప్రమత్తతగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

నష్టపరిహారం ఇప్పించండి

జేసీ, డీఆర్‌ఓ ఎదుట విలపించిన వృద్ధుడు


జేసీ రమామణి, డీఆర్‌ఓ మల్లీశ్వరిదేవి ఎదుట విలపిస్తున్న పి.నబిరసూల్

అనంతపురం అర్బన్: తన పొలం నుంచి కర్ణాటకు చెందిన కేపీటీసీఎల్ హై టెన్షన్ విద్యుత్ లైన్ వేసే క్రమంలో తీగలకు వేలాడదీయడంతో తన కుమారుడుకి వెన్నెముక విరిగిందని, చికిత్సకు అయిన రూ.5 లక్షలు మొత్తాన్ని నష్టపరిహారంగా ఇప్పించాలని జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి, డీఆర్‌ఓ సి.మల్లీశ్వరిదేవి ఎదుట నబిరసూల్ విలపించాడు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌తో వారికి తన సమస్యని నబిరసూల్ చెప్పుకున్నాడు. మడకశిర మండలం మెలవాయి గ్రామంలోని తమ పొలంలో విద్యుత్ లైన్ వేసేందుకు పరిహారం ఇవ్వకుండా కేపీటీసీఎల్ కంపెనీని చేపట్టిన పనులను తాను, తన కుమారుడు కొద్ది రోజుల క్రితం అడ్డగించామన్నారు. ఈ క్రమంలో తీగలను పట్టుకున్న తమని అలాగే పైకి లాగారన్నారు. మమల్ని క్రేన్ ద్వారా లాగడంతో తన కుమారుడిని వెన్నెముక విరిగిందని చెప్పాడు. అతని వైద్య ఖర్చులకు దాదాపు రూ.5 లక్షలు ఖర్చు చేశామన్నారు. ఈ మొత్తాన్ని కంపెనీ ద్వారా నష్టపరిహారంగా ఇప్పించి న్యాయం జరిపించాలని కోరాడు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

అనంతపురం



ఎస్వీసినీమాక్స్–జయజానకీ నాయక	
నీలిమ	అమీతుమీ
త్రివేణి	వివేకం
తరంగణి	ఆనందో్బ్రహ్మ
తేజస్విని	ఎ జంటిల్మన్
శాంతి	నేనే రాజు నేనే మంత్రి
సుధ	అర్జున్‌రెడ్డి
గౌరి	ఫిదా
గాయత్రి	వీఐపీ 2
గంగ	అర్జున్‌రెడ్డి
గౌతమి	లై

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు 2) నలుపు
    3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్తును (AC)ను ఏకముఖ విద్యుత్తుగా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
    1) క్రిట్రాన్ 2) MOSFET
    3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్ 2) కార్బన్
    3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము 2) కార్బన్
    3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నొలీ సిద్ధాంతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు 2) తెలుపు
    3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జెడ్పీహెచ్‌ఎస్,
నందికొట్కూరు



Real Numbers

Euclid's Divisadfion Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2,... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

   i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

అనంతపురం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore





MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



నిండు జాబిలి తెలుగు



ధర్మవరం అర్బన్/ అనంతపురం కల్చరల్:

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఆగస్టు 29న మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నాం. గ్రామ్యభాష అయిన కోలాటం, జానపదం, నాటకం, యక్షగానం, పద్యాలు, గద్యాల ద్వారా తెలుగుభాష వ్యాప్తిలోకి వచ్చింది. క్రీ.పూ.2వ శతాబ్దంలోనే హాలుని గాథాసప్తపతి గ్రంథంలో అత్త, అమ్మ, అయ్య లాంటి పదాలు వాడటం సాహిత్య పరిశోధకులు కనుగొన్నారు. అష్టావధానం సృష్టికర్తలు 'తిరుపతి వెంకటకవులు' కురుక్షేత్రం నాటకాన్ని సాధారణ వ్యక్తి కూడా ఆస్వాదించడానికి అనుకూలంగా రచించారు. హరికథకు ఆద్యుడు ఆదిభట్ల నారాయణదాసు, బమ్మెర పోతన, శ్రీకృష్ణదేవరాయలు, పానుగంటి తెలుగన, పరవస్తు చిన్నయసూరి, యోగివేమన, బద్దెన, విశ్వనాథ సత్యనారాయణ, డాక్టర్ సి.నారాయణరెడ్డి తదితర కవులు తెలుగుభాష కనుమరుగు కాకుండా కాపాడారు. అనంత కృష్ణమాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్ విశ్వం, మాడుగుల నాగ ఫణి శర్మతో పాటు ఎందరో ప్రముఖులు 'అనంత'లోనే జన్మించి తెలుగుభాషా వికాసానికి తోడ్పాటునందించారు. 'తెలుగు భాషా వికాస ఉద్యమాన్ని' డాక్టర్ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి జిల్లాలో 2002 నుంచి నిర్వహిస్తున్నారు.

డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ద్వారా తెలుగుదనం ఉట్టిపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పుట్లూరు హరికృష్ణ నేతృత్వంలో తెలుగు కవుల రక్షణ వేదిక, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెన్నెల సహృదయ సాహితీ వేదిక, పిళ్లా కుమారస్వామి తదితరుల ఆధ్వర్యంలో సాహితీ స్రవంతి, పండిట్ రియాజుద్దీన్ అహ్మద్ నేతృత్వంలో 'డాక్టర్ ఉమర్‌ఆలీషా సాహితీ సమితి' నడుస్తున్నాయి. ఈ సంస్థలలోని వారందరూ తెలుగు భాషను ప్రచారం చేయడంలో, వివిధ కవులు జయంతి, వర్ధంతులను జరపడంలో, ఆంగ్ల భాషా వ్యామోహాన్ని అడ్డుకోవడంలో తమ వంతు పాత్రనిర్వహిస్తున్నారు.

తెలుగుభాష పలుకు..

- తరతరాల చరిత.. తెలుగుభాషతోనే భవిత
- ఆధునిక పోకడలతో తల్లిభాషను విస్మరిస్తున్న వైనం
- ప్రభుత్వ పాఠశాలల్లో కనుమరుగైన తెలుగుమీడియం
- నేడు మాతృభాషా దినోత్సవం

'తెలుగుదేల యన్న? దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ
యెల్ల నృపులు గొలువ యెఱుగ వేబాసాడి
దేశభాషలందు తెలుగు లెస్స!'

– శ్రీకృష్ణదేవరాయలు

తేట తేనియల తెల్లని పాలమీద మీగడ గిడుగు
కూరి తెలుగు భాషకు గొడుగు గిడుగు

– పులిదిండి మహేశ్వర్

'చక్కెర కలసిన తీయని
కమ్మని తోడు పెరుగు తెలుగు..
చక్కని పలుకుల సొబగుల నడకల
హంసహొయలు తెలుగు..
చదువుల తల్లికి సుమధురశైలికి
పుట్టినిల్లు తెలుగు..
అంటూ అమ్మను మరచిపోలేము,
అమ్మ భాష తెలుగును మరువబోమంటూ
తెలుగు ప్రజలందరూ ప్రతిజ్ఞ చేద్దాం..
తెలుగును జీవింపచేద్దాం..

ప్రపంచంలో ఏ భాషలోలేని పద సంపద తెలుగుభాషలో ఉంది. 56 అక్షరాలు ఉన్న ఏకైక తెలుగుభాష మనదే. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉన్న భాషల్లోనే విద్యనభ్యసిస్తుంటే కేవలం మన భారతదేశంలో మాత్రమే పరభాష అయిన ఆంగ్లంపై ఆధారపడుతున్నారు. మాతృభాష అయిన తెలుగును మరిచి పరభాష అయిన ఆంగ్లభాషను ప్రేమిస్తూ కన్నతల్లిని మనమే చేతులారా చంపుకుంటున్నాము.

అనంతపురంలో నేడు ప్రత్యేక కార్యక్రమాలు

తెలుగు భాషా వైభవాన్ని చాటడం, మాతృభాష సౌందర్యాన్ని గుర్తుచేయడం కోసం గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ నేపథ్యంలోనే మంగళవారం వివిధ సంస్థల వారు అనంతపురంలో భాషాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7.30 గంటలకు తెలుగుతల్లి విగ్రహం వద్ద తెలుగుభాషకు నీరాజనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలుగుభాషా పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు ఎస్వీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షులు డాక్టర్ నారాయణ తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక విశాలంధ్ర బుక్ హౌస్‌లో భాషా శాస్త్రాలపై ప్రత్యేక రిబేటు అందిస్తున్నట్టు బుక్ హౌస్ మేనేజర్ చెట్ల ఈరన్న తెలిపారు. నగర శివార్లలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు డాక్టర్ జెన్నే ఆనంద్ తెలిపారు.

సాహితీవేత్తలకు మాతృభాషా పురస్కారాలు

అనంతపురం కల్చరల్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు చెందిన ముగ్గురు సాహితీవేత్తలకు మాతృభాషా పురస్కారాలను ప్రకటించింది. జిల్లా రచయితల సంఘం (జిరసం) అధ్యక్షులు డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పతికి రమేష్‌నారాయణ, డాక్టర్ రాధేయ తదితరులు మంగళవారం విజయవాడలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డులందుకుంటారు. జిల్లా వాసులకు ప్రత్యేక గౌరవం దక్కడం పట్ల జిల్లా రచయితల సంఘం, కబీర్ అకాడమీ హర్షం ప్రకటించాయి.

తెలుగుభాషలో పాలన ఏదీ?



ప్రభుత్వం తెలుగుభాషలోనే పరిపాలన సాగాలని చెప్పినా ఏ శాఖాధికారులు కూడా తెలుగుభాషలో పాలన కొనసాగించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటి వరకు తెలుగులో పాలన చేసిన దాఖలాలులేవు. అధికారులు నడిపే వాహనాలకు సైతం తెలుగుభాషలో పేర్లు రాయించుకోవాలని ప్రభుత్వం ఆదేశించినా ఏ ఒక్క అధికారి కూడా పాటించకపోవడాన్ని చూస్తే మాతృభాష తెలుగుపై ఏమాత్రం మమకారం ఉందో అర్థమవుతోంది.

– జయసింహ, విశ్రాంత తెలుగు పండితులు

తెలుగు మాధ్యమం రద్దు బాధాకరం



ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మాధ్యమం రద్దు చేసి కేవలం ఆంగ్లభాషను ప్రవేశపెట్టడం సబబుకాదు. మన ప్రభుత్వమే తెలుగుభాషను గౌరవించకపోతే ఎలా? తెలుగుభాషను గౌరవించి తెలుగు, ఆంగ్లభాషల్లో విద్యనభ్యసించేలా ఉండాలి. ఇలా ఆంగ్లభాషపై మక్కువతో తెలుగు మీడియంను తొలగించడం సబబుకాదు. ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలి.

– వేణుగోపాలాచార్యులు, ఉపాధ్యాయులు, ధర్మవరం

జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి కృషి



క్రికెట్ మ్యాట్, కిట్‌ను అందిస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఒలింపిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని నీలం సంజీవరెడ్డి క్రీడా మైదానంలో నగర క్రికెట్ అసోసియేషన్‌కు మ్యాట్, క్రికెట్ కిట్‌ను ఆయన అందించారు. ఈ కార్యక్రమానికి నగర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మచ్చా మాట్లాడుతూ సంజీవరెడ్డి క్రీడా మైదానంలో క్రికెట్ మ్యాట్ లేకపోవడం చాలా బాధించిందన్నారు. దీంతో స్టేడియానికి క్రికెట్ మ్యాట్‌ను, కిట్‌ను అందించడం జరిగిందన్నారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. మహిళా క్రికెట్‌ను మరింతగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. క్రికెట్ అభివృద్ధికి జిల్లాలోని సీనియర్ క్రీడాకారులందరు కలిసి రావాలన్నారు. లోథా కమిటీ సిఫార్సులు అమలైతే స్టేడియంలో సీనియర్ క్రికెటర్లతో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం నగర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి విజయరాజు మాట్లాడుతూ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లకు ఉచితంగా కిట్, మ్యాట్‌ను అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రాజశేఖర్‌రెడ్డి, నరేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్–16 క్రికెట్ సెమీస్‌లో అనంత జట్టు


అనంతపురం సప్తగిరి సర్కిల్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతున్న అండర్–16 క్రికెట్ టోర్నీలో అనంత జట్టు సెమీస్‌కు చేరింది. సోమవారం జరిగిన రెండోరోజు పోటీల్లో అనంతపురం 85.5 ఓవర్లలో 393 పరుగులు చేసి తన ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. జట్టులో కామిల్ 78 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 115 పరుగులకే ఆలౌటైంది. అనంత జట్టు బౌలర్లలో కామిల్ 4, మీరజ్‌కుమార్ 4 వికెట్లు సాధించారు. అనంతరం ఫాలో ఆన్‌లో భాగంగా బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 41.5 ఓవర్లలోనే 77 పరుగులకే పేకమేడలా కుప్పకూలారు. అనంతపురం బౌలర్లలో కామిల్, మీరజ్‌కుమార్‌లు మరోసారి తమ మ్యాజిక్ ఫిగర్ 4 వికెట్లను సాధించి జట్టుకు ఇన్నింగ్స్, 201 పరుగుల తేడాతో ఘన విజయాన్నందించారు. దీంతో అనంతపురం జట్టు అండర్–16 పోటీల్లో సెమీస్‌కు చేరింది. జట్టు సెమీస్‌కు చేరడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది.



సెమీస్‌కు చేరిన అనంత జట్టు

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1620.76అడుగులు
ఇన్‌ఫ్లో	: 6928 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 850 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 60.310 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	: 1617.75అడుగులు
ఇన్‌ఫ్లో	: 6875 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 8878 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 52.350 టీఎంసీలు



అనంతపురం | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

మట్టి గణేష్‌కి జై

పర్యావరణహితం కోసం 'సాక్షి' పిలుపు మేరకు చాలా మంది మట్టిగణపయ్యలు ప్రతిష్టించారు. తాము మట్టిమేలు తల పెట్టామంటూ సెల్ఫీలు తీసి పంపారు.



కార్తీక్, అనంతపురం



వంశీ, అనంతపురం




చంద్రశేఖర్, అనంతపురం



యోగి, అనంతపురం

ఉమా తనయా నమో నమః





కమలానగర్‌లో 108 చేతుల వినాయకుడు, జీసెస్‌నగర్‌లో ఈశ్వర వినాయకుడు,



సప్తగిరి సర్కిల్‌లోని వినాయకచౌక్‌లో వినాయకుడితో యువతుల సెల్ఫీ..



సెల్ఫీలు తీసుకుంటున్న భక్తులు



ఉమానగర్‌లోని ఈశ్వరుని వినాయకుడు



నీరుగంటి వీధిలోని రథం వినాయకుడు

శోభాయాత్ర సాగుతుందిలా

అనంతపురం కల్చరల్:

ఐదురోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి సిద్ధమయ్యాడు. ఈసారి హెచ్చెల్సీ కెనాల్‌లో నీళ్ల లేకపోవడంతో నిమజ్జనం శింగనమల చెరువులో నిర్వహిస్తున్నారు. అందుకు తగ్గట్టు నిర్వాహకులతో పాటు పోలీసు యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో దాదాపు 600 వరకు వినాయక మంటపాలను ఏర్పాటు చేశారు. ప్రధాన కూడలి అయిన సప్తగిరి చౌక్ వద్ద నుంచి నిమజ్జనానికి తరలి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సాయంత్రం 4 గంటలకు పూజలు

మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక పూజల తర్వాత నిమజ్జన ప్రారంభమవుతుంది. ప్రాచీన కళారూపాలతో, భజన సంఘాల నామస్మరణ నడుమ వినాయకుడు రాజురోడ్, శ్రీకంఠం సర్కిల్, ఆర్ట్స్ కళాశాల, టవర్‌క్లాక్ మీదుగా పాతూరు తాడిపత్రి బస్టాండు చేరుకుంటాడు. ఇక్కడకు రావడానికి రాత్రి 9 గంటలవుతుందని వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు పరుచూరి రమేష్ తెలిపారు.

రాత్రి నుంచే ట్రాఫిక్ కష్టాలు

సోమవారం రాత్రే నగరవీధులు రద్దీగా మారాయి. గణేశుడి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో సప్తగిరి సర్కిల్ వద్ద గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతూ నగరవాసులకు ఇబ్బందికి గురిచేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

శింగనమల వరకు..

తాడిపత్రి బస్టాండు నుంచి నేరుగా ఎటువంటి కోలాహలం లేకుండా బుక్కరాయ సముద్రం..రెడ్డిపల్లి.. రోటరీపురం... కొర్రపాడు.. ఎస్ఆర్ఐటీ మీదుగా శింగనమల చెరువు చేరుకుని అక్కడ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.

తిరుగు ప్రయాణమిలా..

నిమజ్జనం అనంతరం శింగనమల చెరువు నుంచి చిన్నజలాలపురం.. నరసాపురం.. నాగులగుడ్డం... ఓబుల కొట్టాల, ఆకులేడు..లోలూరు..బీ.కొత్తపల్లి..వడియం పేట..పాములాయి.. సోములదొడ్డి మీదుగా నగరం చేరుకుంటారు. ఈ క్రమంలోనే నిమజ్జనం తర్వాత తిరిగి అనంతకు రావడానికి అర్ధరాత్రి 1 గంట దాటవచ్చని అందరూ భావిస్తున్నారు.





నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



దుర్గాంజనేయ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ప్రదేశం

శింగనమల: శింగనమల చెరువు దగ్గర జరుగుతున్న నిమజ్జన పనులు దాదాపుగా పూర్తయ్యాయి. సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, పోలీస్, రెవిన్యూ అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఆర్అండ్‌బి అధికారులు దుర్గాంజినేయ దేవస్థానం వద్ద చెరువు వైపు, పాతమరువలోలోను చెరువు వైపు బారికేడ్లును ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ ఈఈ రాజేష్‌కుమార్ , ఏఈ ఓబులపతిలు నిమజ్జనం ప్రదేశంలో కంపచెట్లు తొలగించి, గుంతలు పూడ్చి వేశారు. చెరువులో ఎర్రమట్టిని తొలించి రోడ్డు వేశారు. ట్రాన్స్‌కో డీఈ నాయక్, ఏఈ ప్రసాద్‌లు విద్యుత్ సౌకర్యం పనులు పర్యవేక్షించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రెండు ట్రాన్స్‌పార్మర్లును ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అనంతనగర పాలక సంస్థ వారు సిబ్బంది విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు.

నాలుగు క్రేన్‌లు సిద్ధం

వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నాలుగు పాయింట్లు ఏర్పాటు చేశారు.

చిన్న చిన్న విగ్రహాలను దుర్గాంజినేయకొండ వద్ద, పెద్ద విగ్రహాలను పాతమరువలో మూడు చోట్లు నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు క్రేన్‌లు వినియోగిస్తున్నారు.



పాతమరువులో విద్యుత్ దీపాలకు స్తంభాలను ఏర్పాటు చేస్తున్న నగర పాలక సంస్థ సిబ్బంది



చెరువు వద్ద కొత్తగా రోడ్డు వేసిన దృశ్యం

పటిష్ట బందోబస్తు

సాక్షి ఇంటర్వ్యూ

అనంతపురం సెంట్రల్: 'కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన వేడుకలకు పటిష్ట బందోబస్తు కల్పించాం. ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదన్నదే మా లక్ష్యం. పోలీసులతో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కలిసిరావాలి. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలి' అని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహిస్తున్న వినాయక నిమజ్జన వేడుకలకు సంబంధించి ఏర్పాటు చేసిన బందోబస్తు, తీసుకుంటున్న చర్యలపై ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

సాక్షి: వినాయక నిమజ్జనం వేడుకలకు ఎలాంటి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు..?

ఎస్పీ: వినాయక నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట బందోబస్తు కల్పించాం. కదిరికి నేనే స్వయంగా వెళ్తున్నా. అనంతపురంలోని నిమజ్జనం వేడుకలను అడిషనల్ ఎస్పీ మల్యాద్రి పర్యవేక్షిస్తారు. దీంతో పాటు ప్రతి డివిజన్‌లో డీఎస్పీలకు బాధ్యతలు అప్పగించాం. నిరంతర పర్యవేక్షణ నడుమ నిమజ్జన వేడుకలు జరుగుతాయి.

సాక్షి: నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి షరతులు విధించారు?



జీవీజీ అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ

ఎస్పీ: ఈ ఏడాది వర్షాభావం వల్ల దగ్గర్లో నీటి వనరులు లేవు. దీంతో నిమజ్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అనంతపురంలోని విగ్రహాలన్నింటినీ దాదాపు 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకున్నాం. అందువల్ల ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటలకు శోభాయాత్ర ప్రారంభించాలి. సాయంత్రం 6 గంటలకు నిమజ్జనం పూర్తి కావాలి.

సాక్షి: నిమజ్జనం సందర్భంగా రాకపోకలు ఎలా నియంత్రిస్తున్నారు?

ఎస్పీ: ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. రహదారుల వెంబడి అదనపు బలగాలను మొహరించాం. అతివేగం, పరిమితికి మించి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ద్విచక్రవాహనాలను పూర్తిగా నిషేదిస్తున్నాం. అలాగే శోభాయాత్ర వాహనాలపై ముగ్గురు, నలుగురుకు మించి ఉండకూడదు. అనంతపురంలో తాడిపత్రి బస్టాండుకు దాటి ఎక్కువ మందికి వెళ్లడానికి వీల్లేదు. వచ్చే టప్పుటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా శింగనమల నుంచి లోలూరు క్రాస్ మీదుగా జాతీయ రహదారి వెంట రావాల్సి ఉంటుంది.

సాక్షి: పోలీసుల నిబంధనలకు ఉత్సవ సమితి నిర్వాహకులు సహకరిస్తున్నారా?

ఎస్పీ: ఆలస్యంగా శోభయాత్ర మొదలుపెడితే రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అస్కారం ఉంది. ఒక కుటుంబంలో విషాదం జరిగినా అది తీరనిలోటు. అందువల్ల ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసులతో కలిసి రావాలి. ప్రతి ఒక్కరూ పోలీసుల నిబంధనల మేరకు శోభాయాత్ర ప్రారంభించి వీలైనంత త్వరగా నిమజ్జనం వేడుకలు ముగించాలి. వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలి. నిమజ్జనం ప్రాంతం చోట చెరువుల్లోకి దిగరాదు. పూడిక ఉండడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలి.

సాక్షి: నిమజ్జనం విధుల్లో ఎంతమంది పోలీసులు పాల్గొంటున్నారు.?

ఎస్పీ: అనంతపురంలో ఐదుగురు డీఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 30 మంది ఏఎస్ఐలు, 85 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 300 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డు, బ్లూకోట్స్, స్పెషల్ పార్టీ బలగాలు పాల్గొంటాయి.

- తాడిపత్రిలో నలుగురు డీఎస్పీలు, 7 మంది సీఐలు, 15 మంది ఎస్ఐలు, 25 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 200 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డ్స్, స్పెషల్ పార్టీ బలగాలు ఏర్పాటు చేశాం.
- కదిరిలో నలుగురు డీఎస్పీలు, 19 మంది సీఐలు, 33 మంది ఎస్ఐలు, 34 మంది ఏఎస్ఐలు, 90 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 278 మంది కానిస్టేబుళ్లు, 150 మంది హోంగార్డులు బందోబస్తులో పాల్గొంటున్నారు.

అత్యవసరంలో సిద్ధం

జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి సత్యనారాయణ



అనంతపురం సెంట్రల్: జిల్లాలో అనంతపురం, తాడిపత్రి, కదిరి ముఖ్య పట్టణాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి విపత్తులు వచ్చినా ఎదుర్కొనేందుకు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంటారని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి కె. సత్యనారాయణ తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అగ్నిమాపకశాఖ అధికారులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ వాహనంతో పాటు ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అంతేకాకుండా నిమజ్జనం జరిగే అన్ని ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను విధుల్లో ఉంచినట్లు వివరించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలకు పుట్టపర్తి, ఉరవకొండ ఫైర్‌స్టేషన్ కార్యాలయాల నుంచి అదనపు సిబ్బందిని తరలించినట్లు వివరించారు.

"రెండు వైద్య శిబిరాలు"

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



వినాయక నిమజ్జనం సందర్భంగా శింగనమల, బుక్కరాయసముద్రం వద్ద రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ముగ్గురు వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలను అందుబాటులో ఉంచుతున్నాం. అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నాం. నిమజ్జనం ప్రదేశం వద్ద రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంటాయి. ఈతరాని వారు చెరువులోకి వెళ్లొద్దు. గుంపులు గుంపులుగా కూడా వెళ్లడం మంచిది కాదు. ఫస్ట్ ఎయిడ్, ఎమర్జెన్సీ మందులను సిద్ధం చేసుకున్నాం. శింగనమల ఆస్పత్రి సిబ్బందిని అప్రమత్తం చేశాం. వైద్య సేవలను ప్రోగ్రాం ఆఫీసర్లు పర్యవేక్షిస్తుంటారు.

ట్రాఫిక్ ఆంక్షలు కట్టుదిట్టం

ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప




అనంతపురం సెంట్రల్: వినాయక నిమజ్జనం సందర్భంగా అనంతపురం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు కట్టదిట్టం చేసినట్లు ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప తెలిపారు. మంగళవారం నగరంలోకి ప్రైవేటు వాహనాలకు అనుమతి నిషేధించారు. ఉదయం 10 గంటల నుంచి శోభాయాత్ర ప్రారంభమయ్యే అవకాశాలున్నందున సుభాష్‌రోడ్డు, ఎన్‌టీఆర్ మార్గ్, రాజురోడ్డు, పాతూరు తదితర ప్రాంతాల్లో కార్లు, ప్రైవేటు వాహనాలు పార్కింగ్‌కు అనుమతి లేదన్నారు. ఎవరైనా పార్కింగ్ చేసి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆర్టీసీ బస్సు రాకపోకలను కూడా మళ్లీ వివరించారు.

బస్సులు ఇలా నడుస్తాయి

- కళ్యాణదుర్గం, బళ్ళారి రహదారుల నుంచి వచ్చే బస్సులు రెండవ, మూడవ రోడ్డుల గుండా బస్టాండ్ లోకి వెళతాయి.
- తాడిపత్రి, గుత్తి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు గుత్తిరోడ్డు కెనాల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంటాయి.
- తాడిపత్రికి వెళ్లే వాహనాలకు సంబంధించి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు



అనంతపురం కల్చరల్: వినాయక చవితి సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక కమలానగర్‌లో సాగిన శాస్త్రీయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంధ్యామూర్తి శిష్యబృందం భరతనాట్యంతో వినాయకునికి నృత్యనీరాజనాలర్పించింది. నిర్వాహకులు సుధీర్ మిత్రబృందం ఆధ్వర్యంలో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులందించారు.